APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక




జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న సీఎండీ ఎన్.బలరామ్

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 05- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 12 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## తదుపరి తరం సంస్కరణలు అవసరం

- అందుకే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ-నీలగిరివార్త :**

కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ ధమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే

మిగతా 2వ పేజీలో..

## ఏపీలో వైఎస్ షర్మిల? తెలంగాణలో కవిత?

- ఏం జరగబోతోంది?
- కవిత,షర్మిల మధ్యసమాంతరాల్ని ప్రజలు బేరీజు వేసుకునే సందర్బం?
- తెలంగాణలో గుర్తింపులో ఉన్నకవిత రాజకీయ మూలాలు?
- ఢిల్లీలో సంబంధాలు ఏర్పరచుకున్న కవిత కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర?
- కవిత తాను స్థాపించిన జాగృతి సంస్థ ద్వారా,మహిళల సమీకరణ?
- తెలంగాణలో పార్టీని పెట్టిన షర్మిల విజయవంతం కాని పరిస్థితి?
- కాంగ్రెస్‌లో విలీనమై ఆంధ్రప్రదేశ్ కు మారవలసిన దుస్థితి?





**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

బీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసింది. ఆమె కొత్త పార్టీని ఇంకా ప్రకటించలేదు. అయితే కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని టాక్!దతెలంగాణలో కవిత ఏపీలో షర్మిల మధ్య సమాంతరాలను ప్రజలు గుర్తు పట్టారు. కవిత లాగే, షర్మిల కూడా తన సోదరుడు జగన్ మోహన్ రెడ్డితో విడిపోయి వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించారు. కానీ షర్మిల ప్రయత్నం విజయవంతం కాలేదు, ఆమె కాంగ్రెస్‌లో విలీనం అయి ఆంధ్రప్రదేశ్‌కు మారవలసి వచ్చింది. అయితే, షర్మిల లాగా కవిత అంత తేలికైనది కాదని చాలామంది భావిసున్నారు. షర్మిల రాజకీయ కార్యకలాపాలు పాదయాత్రలు, ప్రత్యర్థులపై అప్పుడప్పుడు విమర్శలకే పరిమితం అయ్యాయి. దీనికి విరుద్ధంగా, కవిత సంవత్సరాలుగా రాజకీయాల్లో లోతుగా నిమగ్నమై, తెలంగాణ అంతటా బలమైన పలుకుబడిని ఏర్పరుచుకున్నారు. కవిత రాజకీయ మూలాలు తెలంగాణ గుర్తింపులో ఉన్నాయి. 2006లో స్థాపించబడిన తెలంగాణ జాగృతి ద్వారా, ఆమె యువత, మహిళలను సమీకరించింది,వేలాదిమందికి వృత్తి శిక్షణ ఇచ్చారు. బతుకమ్మను పునరుద్ధరించింది.రాష్ట్ర సాధన ఉద్యమానికి ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రోత్సాహాన్ని ఇచ్చింది.ఆమె 2014-2019 మధ్య నిజామాబాద్ ఎంపీగా పనిచేశారు. పార్లమెంటరీఅనుభవాన్ని పొందారు. ఢిల్లీలో సంబంధాలను ఏర్పరచుకున్న కవిత కార్మికఉద్యమాలలోకీలకపాత్ర పోషించారు. సింగరేణి కాలరీస్‌లో యూనియన్లకు, హింద్ మజ్దూర్ యూనియన్ వంటి జాతీయ సంస్థలకు నాయకత్వం వహించారు. ఆమె వక్తృత్వ నైపుణ్యాలు, తెలంగాణ సమస్యలపై పట్టుకు పేరుగాంచిన ఆమె సమాజాలతో సన్నిహితంగా ఉంటుంది.అయినప్పటికీ, ఆమె అతి పెద్ద సవాలు ఏమిటంటే ఆమె ప్రతిపక్ష పార్టీలను మాత్రమే కాకుండా బీఆర్ఎస్‌ను కూడా ఎదుర్కోవాలి. కేటీఆర్, కేసీఆర్ కూడా చివరికి ఆమెనురాజకీయంగా లక్ష్యంగా చేసుకో వచ్చు. ఇది ప్రత్యక్ష పోరాటాన్ని సృష్టిస్తుంది. ఇది ముందుకు సాగే మార్గాన్ని సవాలుగా చేస్తుంది.

## మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చాం!

- కామారెడ్డి వరద ప్రాంతాల పర్యటన లో సీఎం రేవంత్ రెడ్డి
- ఇసుక మేటలు తొలగింపునకు నిధులు మంజూరు చేస్తాం!
- అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద కామారెడ్డిలో వచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆస్తినష్టం,ప్రాణనష్టం జరగకుండా చూశారని అన్నారు. కామారెడ్డిలోని జీఆర్ కాలనీకి రేవంత్ చేరుకున్నారు. వరదలకు దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు ఆర్ అండ్ బి బిడ్జ్ ను పరిశీలించారు. బ్రిడ్జి పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులను తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, బ్రిడ్జ్ కమ్ బ్యారేజి లేదా బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్ తరహాలో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిఎం కామారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నేతలకు సూచిస్తున్నానని, వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు.క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## గబ్బర్‌సింగ్ టాక్స్ అంటూ విమర్శలు చేసిన కవితపై భగ్గుమన్న బీజేపీ



- బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్‌రావు సంచలన వ్యాఖ్యలు
- తలలో మెదడుఉందా? లేక పెండ పెట్టుకుని మాట్లాడుతున్నారా?
- కవితను తమ పార్టీలోకి తీసుకునే ప్రశ్నే లేదని ఖరాఖండిగా చెప్పారు
- ప్రజలు మార్పు కోరుకొనే తరుణంలో బీజేపీనే ప్రత్యామ్నాయమని ధీమా!

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

బీఆర్ఎస్ నుంచి కవిత రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కవిత రాజకీయ భవిష్యత్తుపై పలు ఊహాగానాలు వెలువడుతున్న వేళ, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత బీజేపీలో చేరే అవకాశాలను రామచందర్‌రావు కొట్టి పడేశారు.అవినీతి పరులకు బీజేపీలో స్థానం లేదని స్పష్టం చేశారు. ఆమెను తమ పార్టీలోకి తీసుకునే ప్రశ్నేలేదని ఖరాఖండిగా చెప్పారు. దీంతో కవిత బీజేపీలోకి వచ్చే అవకాశాలు పూర్తిగా మృగ్యమయ్యాయి. గబ్బర్‌సింగ్ టాక్స్ అంటూ విమర్శలుచేసిన కవితపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు రామచందర్‌రావు. అలాంటి వ్యాఖ్యలు చేయడం అనాగరికంగా ఉందని, తలలో మెదడు లేకుండా పెండ (గోబర్) ఉన్నట్టు మాట్లాడుతున్నారు అంటూ మండిపడ్డారు. ఇది రాజకీయ సాంకేతికతను పూర్తిగా ఉల్లంఘించే చర్య అని పేర్కొన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ వేర్వేరు లేవని, అన్నదమ్ముల్లాంటివని వ్యాఖ్యానించారు రామచందర్‌రావు. ఈ రెండు పార్టీలు రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపించారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకునే స్థితికి వచ్చిన తరుణంలో, బీజేపీనే అలాంటి మార్పుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ రైతుల్ని వెంటాడుతున్న యూరియా కష్టాలు



- ఎప్పుడు యూరియా లోడ్ వస్తుందోనని అర్ధరాత్రి వరకు పడిగాపులు
- యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రైతులు రోడ్లపై బారులు
- ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు.

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సాగు పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ తరుణంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.యూరియా లేకపోతే సాగు కష్టమని, దిగుబడి తగ్గుతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం అనేక పాట్లు పడుతున్నారు. యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రోడ్లపై బారులు తీస్తున్నారు. యూరియా కోసం అన్నదాతల అవస్థలు అన్నీఇన్నీ కావు.గంటల తరబడి క్యూలో వేచిఉన్నా ఫలితం లేకుండా పోతోంది. ఏ క్షణం లో యూరియా లోడ్ వస్తుందోనని? అర్ధరాత్రి సైతం పంపిణీ కేంద్రాల దగ్గరే పడిగాపులు కాస్తున్నారు రైతులు. రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్న పరిస్థితి కొనసాగుతుంది. అర్ధరాత్రి అపరాత్రని లెక్కచేయకుండ పంపిణీ కేంద్రాల దగ్గరే ఎదురు చూస్తున్నారు. ఎరువుల లారీ

మిగతా 2వ పేజీలో..



## అమిత్ షా పర్యటన రద్దు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

కేంద్రహోంమంత్రి అమిత్‌షా హైదరాబాద్ పర్యటన రద్దు అయింది. షెడ్యూల్ ప్రకారం 6న ఖైరతాబాద్ గణపతి శోభాయాత్రలో షా పాల్గొనాల్సి ఉంది. కానీ, సెప్టెంబర్ 9న రాష్ట్రపతి ఎన్నిక సన్నాహాలు, ఎంపీలతో భేటీ కారణంగా పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షణ సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
- దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:**

ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతారామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యా సంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్

మిగతా 2వ పేజీలో..

## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

- అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి
- లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒక చోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ

మిగతా 2వ పేజీలో..



## నేడు రేషన్ దుకాణాల బంద్

- రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు

**హైదరాబాద్- నీలగిరివార్త:**

తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ

మిగతా 2వ పేజీలో..



# కేసీఆర్ కోసమే తెలంగాణ జాగృతికి పనిచేశాం!

- కవితపై నిప్పులు చెరిగిన జాగృతి నాయకుడు మేడే రాజీవ్ సాగర్
- అన్ని రకాలుగా వినియోగించుకుని, ఇప్పుడు రోడ్డున పడేశారు
- 19 సంవత్సరాలు పని చేసిన వారి రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి?
- కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటాం!

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోసమే తెలంగాణ జాగృతికి పని చేశామని జాగృతి నాయకుడు మేడే రాజీవ్ సాగర్ తేల్చిచెప్పారు. 19 ఏండ్లు తమను అన్ని రకాల వినియోగించుకుని, ఇప్పుడు రోడ్డున పడేశారని ఎమ్మెల్సీ కవితపై రాజీవ్ సాగర్ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా కవిత మాట్లాడినప్పటి నుండి మేము తెలంగాణ జాగృతికి దూరం అయ్యాం. కవిత లేఖ రాసినప్పటి నుండే కేసీఆర్‌కు ఆమె వ్యతిరేకం అయ్యారు. అప్పటి నుండే మేము జాగృతిని దూరం పెట్టామని రాజీవ్ సాగర్ తెలిపారు.
జాగృతి నాయకులం ఎప్పుడూ కేసీఆర్ కోసమే పని చేస్తాం. కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. కవిత తీసుకున్న నిర్ణయాల వల్ల జాగృతి కోసం పని చేసిన ఎంతో మంది జీవితాలు ఏం అవ్వాలి? 19 సంవత్సరాలు పని చేసిన వారి రాజకీయ భవిష్యత్తు ఏం కావాలి? కవిత సామాజిక న్యాయం అని అంటున్నారు. వారికి 2 సార్లు ఎంపీగా, 2 సార్లు ఎమ్మెల్సీగా అవకాశాలు వచ్చాయి.. కానీ వారి వెనక ఉన్న వారికి సామాజిక న్యాయం జరిగిందా? అని రాజీవ్ సాగర్ నిలదీశారు.

### కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటాం!

బీఆర్ఎస్ కోసం పని చేసే తెలంగాణ జాగృతి నాయకులం మేం అని రాజీవ్ సాగర్ స్పష్టం చేశారు. భవిష్యత్‌లో కూడా కేసీఆర్ కోసం, తెలంగాణ ప్రజల కోసం పని చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంట మన్నారు. కేసీఆర్ కోసం, బీఆర్ఎస్ కోసం పని చేసే తెలంగాణ జాగృతి ఇప్పుడు ఎవరి కోసం పనిచేస్తున్నారు? ఎవరి ఆశయం కోసం పనిచేస్తున్నారు? అని కవితను రాజీవ్ సాగర్ నిలదీశారు.



# రికార్డు ధర పలికిన మైహోమ్ భూజా లడ్డూ వేలం పాట రికార్డు ధర?

- రూ. 51,07,777 లకు లడ్డూ గణేష్ రియల్ ఎస్టేట్ గణేష్ సొంతం
- బాలాపూర్ లడ్డూ వేలం పాట ధరను దాటేసిన వైనం?
- గతేడాది బాలాపూర్ లడ్డూ ముప్పై లక్షల ఒక వెయ్యి రూపాయలు

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త :**

మాదాపూర్ మై హోమ్ భుజాలో లడ్డు వేలం పాట రికార్డు ధర పలికింది. చాలా సేపటి వరకు లడ్డూ వేలంపాట హోరా హోరీగా సాగింది. ఈ వేలంపాటలో రూ. 51,07,777 లకు లడ్డూను గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత ఇల్లందు గణేష్ సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం ఇక్కడ లడ్డు వేలం పాట రూ. 29 లక్షలకు పాడారు. గతేడాది కూడా లడ్డూను గణేష్ ఏ దక్కించుకున్నారు. ఈ ఏడాది కూడా ఆయనే దక్కించుకోవడం విశేషం. గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత, ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామ వాసి గణేష్, సరిత దంపతులు ఈ లడ్డూను దక్కించుకున్నారు. ఇదిలా ఉంటే గతేడాది బాలాపూర్ లడ్డూ ముప్పై లక్షల ఒక వెయ్యి రూపాయలకు వేలం పాడగా ఇప్పుడు మై హోమ్ భుజా లడ్డూ వేలంలో దానిని దాటేసింది.

## తదుపరి తరం సంస్కరణలు అవసరం

మొదటిపేజీ తరువాయి..

దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చాన న్నారు. వస్తు–సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పం దించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్క రణలు అవసరమని భావిం చామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకుశ్రీకారం చుట్టామని తెలిపారు.

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

మొదటిపేజీ తరువాయి..

రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదలవల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తు లకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోంమంత్రి అమిత్‌షాకు అందజేసామని అన్నారు.

# జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న సీఎండీ ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో నాలుగు బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అధ్వర్యంలో ప్రతీ సంవత్సరం దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల




సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను మరో కమిటీ ఎంపిక చేస్తారు. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు.

# కరపత్రాల కథల పర్వం..

- మావోయిస్ట్ పార్టీ కరపత్రంపై కార్మిక సంఘాల నాయకుల స్పందన..
- సి.ఎల్.సి వసూళ్లు పర్వం కరపత్రంపై - నక్క నారాయణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కోల్ బెల్ట్ లో సికాస నిషేధిత మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి అశోక్ పేరుతో దేవాపూర్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ఎన్నికలకు ఒక్క రోజు ముందు అంటే వారం రోజుల క్రితం కరపత్రం వెలుగులోకి రావడం గమనార్హం. సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీ విముక్తి కోసం గత పోరాటాల వారసత్వాన్ని కొనసాగించాలని సింగరేణిలో 60 వేల మంది కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనానికి ఎక్కువ గంటలు పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. ఐ.ఎన్.టి.యూ.సి, ఏ.ఐ.టి.యూ.సి అండదండలతో పర్మినెంట్ కార్మికులను శ్రమ దోపిడీ చేస్తూ, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని, కాంట్రాక్టు కార్మికులు సమాన పనికి సమాన వేతనం సాధింపు దిశగా పోరాటాలు చేపడుతూ లాభాల్లో 30 వేల రూపాయలకు తక్కువ కాకుండా లాభాల వాటాను డిమాండ్ చేస్తూ, విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవిస్తే కంపెనీ చికిత్సతో పాటు చికిత్స కాలం పూర్తి వేతనం చెల్లించాలని తెలిపారు. సింగరేణికి వచ్చిన పూర్తి లాభాలను ప్రకటించి, 40 శాతం లాభాల వాటా ప్రకటించాలనే కనీస పద్ధతిని పాటించకుండా ప్రతి సంవత్సరం 1 శాతం, అరకొరగా 2 శాతాన్ని ఇస్తూ యాజమాన్యం, ప్రభుత్వాలు తమ ఘనతగా ప్రకటించుకోవడం, దీనిని ఇదేదో గొప్ప విజయంగా చెప్పుకుంటున్న ఐ.ఎన్.టి.యూ.సి, ఏ.ఐ.టి.యూ.సి, టీ.బీ.జీ.కే.ఎస్ నాయకులను బ్రోకర్ లీడర్లు అని పేర్కొంటూ ఇప్పటికైనా తమ దళారి విధానాన్ని మానుకొని కాంట్రాక్టు కార్మికులకు రూ.30 వేలకు తగ్గకుండా, పర్మినెంటు కార్మికులకు 40 శాతం లాభాల వాటాను ఇప్పించాలని, అందుకు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ప్రాతినిధ్య ఐ.ఎన్.టి.యూ.సి సర్కార్ సంఘం అని పేర్కొంటూ కనీస వేతన బోర్డ్ చైర్మెన్ మంత్రుల సేవలో నిత్యం మునిగి తేలుతూ, తన ప్రాబల్యాన్ని చూపెట్టుకుంటూ, పైరవిలతో అవినీతి అక్రమాలతో వందల కోట్లు ఆర్జిస్తున్న జనక్ ప్రసాద్ ఊకదంపుడు ఉపన్యాసాలు మాని అన్ని వర్గాల కార్మికులకు న్యాయం జరిగేలాగా ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని ఒప్పించి, కార్మికుల హక్కులు, డిమాండ్‌లను అమలు చేపించాలిని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మిక వ్యతిరేక చర్యలను మానుకోవాలని, లేనట్లయితే కార్మికులే ఆ సంఘాల నాయకులకు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరిస్తున్నాము అని కార్యదర్శి అశోక్ పేరిట లేఖ వెలుగులోకి రావడం జరిగింది. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడం. వైద్య సదుపాయాలు అందించడం. లాభాల వాటా, జీతాల పెంపుదల పై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మాటల్లో..
వేజ్ బోర్డ్ సభ్యుల వెనకాల ఉండి చారిత్రాత్మకమైన పోరాటం చేసి ఒప్పందాలు చేసిన ఘనమైన చరిత్ర సింగరేణి కార్మిక సమైక్యకు ఉంది. టింబర్ యార్డ్, ఎడ్ల బండి, బిల్డింగ్ డిపార్ట్మెంట్ సివిల్ కార్మికులను, సఫాయి కార్మికులను పర్మినెంట్ చేయడంలో వారి పోరాటం మర్చిపోలేనిది. పాఠశాలలు, డిస్పెన్సరీతో వైద్య సదుపాయాలు, త్రాగునీరు, నోరులేని సామాన్య కార్మికులను యాజమాన్యం అణచివేతకు గురిచేసిన సందర్భంలో అండగా నిలిచి కార్మికుల బతుకులకు



### ఆదివాసి హక్కుల సభ పేరు తో గడ్డం లక్ష్మణ్ CLC వసూళ్ల పర్వం.

### అయినా "SFARS" meeting అవసరమా??.

ఆపరేషన్ కగార్ లో భాగంగా అమాయకపు ప్రేరేపిత ఆదివాసి బిడ్డలు ప్రాణాలను ఫణంగా పెట్టి చనిపోతున్నా చెవికెక్కని ప్రకటిత మేధావుల ప్రజా సంఘాల నాయకులు మాత్రం వాళ్ళ అమరత్వపు శవాల మీద చిల్లర కోసం ఎగబడే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజా సంఘాల పేరుతో తమ మనుగడను కొనసాగిస్తూ రహస్య సాయుధ పార్టీ పేరుతో విచ్చలవిడి వసూళ్లకు పాల్పడుతున్నారు.

భూపాలపల్లి జిల్లా కాటారం ఆదివాసి హక్కుల సభ పేరు తో ముడిమడుగుల మల్లన్న తో కలిసి లక్షల రూపాయిలు వసూలు చేసి పెట్టిన మీటింగ్ కు పట్టుమని పది మంది కూడా రాకపోయే సరికి SFARS భాగస్వామ్య సంస్థలు వసూలు చేసిన డబ్బుల గురించి, గడ్డం లక్ష్మణ్ ను, నక్క నారాయణ ను నిలదీసినట్లు తెలిసింది. ఒక దశలో గడ్డం లక్ష్మణ్ పై భౌతిక దాడికి ప్రయత్నించగా మిగితా వారు సర్ది చెప్పినట్లు తెలిసింది. ఈ పరిస్థితిని గమనించిన ముడిమడుగుల మల్లన్న తదుపరి SFARS కార్యక్రమాల నుండి తప్పుకోనున్నట్లు తన సహచరునితో చెప్పినట్లు తెలిసింది.

ఇంత జరిగినా లక్ష్మణ్, నారాయణ రావులు మరోసారి రాష్ట్రవ్యాప్తంగా ధన సమీకరణకు శ్రీకారం చుట్టారు. దీనికి ఈనెల 24వ తేదీన వరంగల్లో ఆదివాసీ హక్కుల సభ పేరిట పాత నాటకాన్ని కొత్తగా ప్రదర్శించేందుకు తెరలేపిందని చెప్పవచ్చు. ఇందులో భాగంగానే ఉమ్మడి వరంగల్, మహబూబ్ నగర్, కరీంనగర్ జిల్లాలలో ఉండే కాంట్రాక్టర్లను, వ్యాపారవేత్తలను, రాజకీయ నాయకులను సంప్రదిస్తూ పార్టీ పేరుతో ఇప్పటివరకు 17 లక్షల 20వేల రూపాయలను వసూలు చేసినట్లు బోగట్ట. ఇంకా రాజకీయ నాయకుల వద్దకు కాళ్ళకు చక్రాలు కట్టుకొని తిరుగుతూ డబ్బులకై దేబిరిస్తున్నారు. ప్రజా సంఘాలన్ని కలిపి ఏర్పాటు చేసుకున్న ఫైనాన్షియల్ కమిటీకి చెప్పకుండా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తమకు నచ్చినట్లు, నచ్చిన వాళ్ళతో జిల్లాలలో వసూళ్లను జరుపుకుంటున్న గడ్డం లక్ష్మణ్ , నక్క నారాయణ ల పని తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నట్లు సమాచారం.

అయితే ఇక్కడ ఆసక్తికర విషయం ఏమంటే అధ్యక్ష కార్యదర్శుల పనితీరు వసూళ్లతోనే సంతృప్తి చెంది ఆగిపోయింది అంటే పొరపాటే, వీరి వసూళ్ల భాగోతాన్ని పౌర హక్కుల సంఘం లోని చీలిక వర్గమైన తిరుమలయ్య, గుంటి రవి, మదన కుమారస్వామి, జాబలి, చిలుక చంద్రశేఖర్ లాంటి నిఖార్సయిన పౌరహక్కుల వాదులు తమ రహస్య పార్టీ అధినాయకత్వానికి ఆధారాలతో సహా చెప్పే ప్రయత్నం చేశారు.. అదే జరిగితే తమ వసూళ్ల బండారం ఎక్కడ బయటపడుతుందోనని అత్యంత హేయమైనటువంటి మార్గంలో శత్రువుతో చేతులు కలిపి పోలీసులకు సమాచారాన్ని అందించారు, పర్యవసానంగా తిరుమలయ్య, చిలుక చంద్రశేఖర్ లను నిన్న 17-08-2025 నాడు ములుగు పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేసారు. ఈ అరెస్టు ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తిరుమలయ్య పై సస్పెన్షన్ వేటు పడుతుందని గడ్డం లక్ష్మణ్ వర్గం ఆనందపడుతున్నారు.

తమ వసూళ్లకు, రాష్ట్ర నాయకులుగా తమ పరపతికి ఎవరైనా అడ్డు తగిలినా ఎంతకైనా తెగించగలమని లక్ష్మణ్, నారాయణరావులు ప్రజాసంఘాల వారికి తెలియజేస్తున్నారని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఇంకా వీరి చేతుల్లో పౌర హక్కులు కాపాడబడతాయనేది ఎడారిలో నీటికై వెతికిన చందంగా ఉంటుందనేది బుద్ధి జీవుల ఆలోచన.

బి. రాజు
రీసెర్చ్ స్కాలర్
ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్

భద్రత భరోసా కల్పించారు అని అన్నారు. ఇటీవల వారు చేసిన ప్రకటనలో అన్ని యూనియన్ ల నాయకులని ఒకే మాదిరిగా పరిగణించడం బాధతో పాటు ఇబ్బందిని కలిగించిందని అన్నారు. ఇటీవల జరిగిన గుర్తింపు ఎన్నికలలో తమ యూనియన్ బరిలో లేకపోయినా గతంలో తము గుర్తింపు ప్రాతినిధ్య సంఘంగా ఉన్నందుకు లేఖలో పేర్కొన్న మాటలను పరిగణంలోకి తీసుకుంటున్నాం అని అన్నారు. లేఖలో ముఖ్యంశాలు ఒకలా పేర్కొన్న అంశాలు మరోలా ఉండడం కనిపిస్తుందని. ఆ వ్యాఖ్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాం. ఎవరైతే ద్రోహులు ఉన్నారో, ఎవరైతే కార్మికులను వేధిస్తున్నారో ఎవరైతే ఫైరవీ కారులు ఉన్నారో అలాంటివారి పేర్లు పెట్టి చెబితే బాగుంటుంది అని. అన్ని యూనియన్ల ప్రతినిధులను ఒకే గాటన కట్టి పెట్టడం భావ్యం కాదని అన్నారు. గతంలో భవిష్యత్తులో ఎల్లప్పుడూ కార్మికుల యోగక్షేమాల కోసం వారికి అండగా తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఉంటుందని భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మికుల కోసం పోరాటం చేసేందుకు తమ యూనియన్ సిద్ధంగా ఉందని వారికోసం యూనియన్ ఏర్పాటు చేస్తామని రాజిరెడ్డి అన్నారు. మా తప్పు ఒప్పులు ఏమైనా ఉంటే సలహాలు సూచనలు ఎవరు చేసినా పరిగణంలోకి తీసుకుంటామని అన్నారు. ఉద్యమ నేపథ్యంలో ఉద్భవించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉద్యమ యూనియన్ అని స్పష్టం చేస్తున్న అని అన్నారు.

### మండిపడ్డ ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య..

కోల్ బెల్ట్ లో సికాస మావోయిస్టులు కార్మిక నాయకులను హత్యలు చేయడం జరిగింది అని అన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు వీటి అబ్రహం, నరసయ్య, భాస్కర్ రావులను హత్యలు చేసి గోరాలకు పాల్పడ్డారని అన్నారు. బ్రోకర్లు, ఫైరవీకరులు దందాలు చేసుకునే వారు బాగానే ఉన్నారని అలాంటి వాళ్లకు ఏమి కాలేదని బాగానే ఉన్నారని అన్నారు. అందుకే ఈ రోజు ఈ గతి పట్టింది మావోయిస్టులకు అని మావోయిస్టులను 2026 నాటికి లేకుండా చేస్తాం అని కేంద్ర ప్రభుత్వం చెబుతు ఆపరేషన్ కగార్ పేరిట కాల్చి పరేస్తున్న దేశంలో ఎవ్వరు మాట్లాడటం లేదని అన్నారు. సిపిఐ పార్టీకి ద్రోహం చేసిన తమ నాయకులను హత్యలు చేసిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నిలిబడం అని ఆ విశ్వాసం జ్ఞానం మావోయిస్ట్ పార్టీకే ఉండాలని మండిపడ్డారు. కనపడకుండా వినపడకుండా బాధ్యత లేకుండా లేఖలు వేయడం ఏదిపడితే అది ఆరోపణ చేయడం సరికాదని దళారులు ఐతే నాయకులు జనంలో ఎందుకు ఉన్నారు అని మావోయిస్టులు జనంలో లేకుండా ఎందుకు పోయారు అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులను ఎట్ల పర్మినెంట్ చేస్తారని? దేశంలో ఎక్కడ చేయలేదని వాళ్లకు కనీస వేతనాలు ఇవ్వకపోతే మాట్లాడలేని స్థితిలో ఉన్న మావోయిస్టులు లేఖల ద్వారా చేసిది ఏమి లేదు అని తన ఇంటి ముందు గడ్డి పీకేది కూడా లేదని మండిపడ్డారు.

### ఓర్వలేక పిచ్చి లేఖలు - కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్..

కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సేవలు గుర్తించి పదవి ఇచ్చారని రాజకీయాల్లో తనకు యాభై ఏళ్ల అనుభవం ఉందని జనక్ ప్రసాద్ అన్నారు. తనతో అన్ని కార్మిక సంఘాలు స్నేహపూర్వకంగా ఉంటాయని రాగద్వేషాలు లేకుండా అందరికి బాధ్యతతో పని చేయడం జరుగుతుందని ఆది పదవి నిర్వహణలో భాగం అని అన్నారు. కార్మికుల సంక్షేమ కోసం వారి హక్కుల కోసం విరామం లేకుండా సేవలు అందిస్తున్న తన పట్ల గిట్టని వారు చేస్తున్న పిచ్చి లేఖల ప్రకటనలు అని అన్నారు. ఇటీవల దేవాపూర్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు సత్యపాల్ రావుకు మద్దతు ప్రకటించిన తరుణంలో ఈ లేఖ రావడం హాస్యాస్పదం అని కొట్టిపారేశారు.

### సివిల్ లిబర్టీస్ కమిటీ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ప్రధానకార్యదర్శి నక్క నారాయణపై కరపత్రం..

పదిహేను రోజుల క్రితం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సామాజిక మాధ్యమాల్లో బి.రాజు రీసెర్చ్ స్కాలర్ ఉస్మానియా యూనివర్సిటీ పేరుతో ఆదివాసీ హక్కుల సభ పేరుతో సి.ఎల్.సి వసూళ్ల పర్వం అనే కరపత్రం ఎస్.ఎఫ్.ఏ.ఆర్.ఎస్ సమావేశం అవసరమా అనే అంశం పై పలు ఆరోపణలు చేశారు. ఈ కరపత్రంలో చేసిన ఆరోపణల పై నక్క నారాయణను వివరణ కోరగా ఆదివారం తమ కమిటీ అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సమావేశం అనంతరం పూర్తి వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని కమిటీ నిర్ణయాలకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు నారాయణ..



### సింగరేణి కార్మిక సమాఖ్య (సి.కా.స)

పత్రిక ప్రకటన తేదీ: 27.08.2025

సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులారా... శ్రమ దోపిడీ విముక్తి కోసం...
గత పోరాటాల వారసత్వాన్ని కొనసాగించండి...

సింగరేణిలో 60 వేల మంది కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనానికి ఎక్కువ గంటలు పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తూ ఎలాంటి హక్కులు పొందలేక పర్మినెంట్ కార్మికుల కంటే అత్యధిక దోపిడీకి గురవుతున్నారు. కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడికి ఫలితంగానే సింగరేణి అధిక లాభాలను గడిస్తుంది.

INTUC, AITUC అండదండలతో పర్మినెంటు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ, యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది. కాంట్రాక్టు కార్మికులు సమాన పనికి సమాన వేతనం సాధింపు దిశగా పోరాటాలు చేపడుతూ లాభాల్లో 30 వేల రూపాయలకు తక్కువ కాకుండా లాభాల వాటాను డిమాండ్ చేస్తూ, విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవిస్తే కంపెనీ చికిత్సతో పాటు చికిత్స కాలం పూర్తి వేతనం చెల్లించాలని తదితర ప్రధాన హక్కులతో పాటు కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంటు చేయాలనే డిమాండ్ తో గత పోరాటాల స్ఫూర్తితో కాంట్రాక్టు కార్మికులు పోరాటాలకు సిద్ధపడాలని ఈ పోరాటాలకు విప్లవ సంఘాలు ఐక్య కూటమిగా ఏర్పడి హక్కులు సాధించే వరకు క్రియాశీల పోరాటాలు చేపట్టాలని పిలుపునిస్తున్నాము.

సింగరేణికి వచ్చిన పూర్తి లాభాలను ప్రకటించి, 40 శాతం లాభాల వాటా ప్రకటించాలనే కనీస పద్ధతిని పాటించకుండా ప్రతి సంవత్సరం 1 శాతం, అరకొరగా 2 శాతాన్ని ఇస్తూ యాజమాన్యం, ప్రభుత్వాలు తమ ఘనతగా ప్రకటించుకోవడం, దీనిని ఇదేదో గొప్ప విజయంగా చెప్పుకుంటున్న INTUC, AITUC, TBGKS బ్రోకర్ లీడర్లు ఇప్పటికైనా తమ దళారి విధానాన్ని మానుకొని కాంట్రాక్టు కార్మికులకు రూ. 30 వేలకు తగ్గకుండా, పర్మినెంటు కార్మికులకు 40 శాతం లాభాల వాటాను ఇప్పించాలని, అందుకు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాము.

ప్రాతినిధ్య INTUC సర్కార్ సంఘం కనీస వేతన బోర్డ్ చైర్మెన్ మంత్రుల సేవలో నిత్యం మునిగి తేలుతూ, తన ప్రాబల్యాన్ని చూపెట్టుకుంటూ, పైరవిలతో అవినీతి అక్రమాలతో వందల కోట్లు ఆర్జిస్తున్న జనక్ ప్రసాద్ ఊకదంపుడు ఉపన్యాసాలు మాని అన్ని వర్గాల కార్మికులకు న్యాయం జరిగేలాగా ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని ఒప్పించి, కార్మికుల హక్కులు, డిమాండ్ లను అమలు చేపించాలని డిమాండ్ చేస్తున్నాము.

గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మిక వ్యతిరేక చర్యలను మానుకోవాలని, లేనట్లయితే కార్మికులే ఆ సంఘాల నాయకులకు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరిస్తున్నాము.

అశోక్
కార్యదర్శి

## తెలంగాణ రైతుల్ని వెంటాడుతున్న యూరియా కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

ఎప్పుడొస్తుందా? అంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా పంపిణీ కేంద్రాల దగ్గర బారులు తీరుతున్నారు. రెండు మూడురోజులు వెయిట్ చేసినా యూరియా అందడంలేదంటూ రైతులు వాపోతున్నారు. కాగా యూరియా కష్టాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేదన్న మంత్రి యూరియా వేరే దేశాల నుంచి దిగుమతి చేసుకోలేకపోయారని విమర్శించారు.

## నేడు రేషన్ దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ఆరోపించింది. వీటితో పాటు డీలర్ల కుటుంబాలకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలు కూడా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

మొదటిపేజీ తరువాయి..

వెసులుబాటు ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా పబ్లిసిటీ సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదుతో ఎన్నికల సంఘం ఆయనకు నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని దరఖాస్తు చేసుకున్న తన పేరు తొలగించలేదన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 05.09.2025




## శ్రీ వీరభద్ర భద్రకాళి అమ్మవారు సన్నిధిలో చివరి రోజు గణపతి ఘనంగా నవరాత్రు ఉత్సవాలు

**భీమదేరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత ఆలయంలో గురువారం రోజున విగ్నేశ్వరుడికి సకల భోగ భాగ్యాలతో నైవేద్యాలు సమర్పించి స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు రాజయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆ గణేశుడు ఆయురారోగ్యాలతో సకల భోగ భాగ్యాలను అష్ట ఐశ్వర్యాలను కలిగించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ఢికి ఇష్టమైన ఆరాధ్య వంటలు అటుకులు చెరుకు గడ బెల్లం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆలయఈవో కిషన్ రావు ఆలయ అర్చకులు సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల పోటీలో సిపిఐ పార్టీ

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 4:**

స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీలో ఉంటుందని సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి యన్ ఆనంద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మిక కష్టజీవులు కోసం యువత పక్షాన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల పక్షాన గాళ్ళమెత్తేది కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా సీపీఐ అన్నారు ఇంతకాలం పోరాటాలు ధర్నాలు రాస్తారో అవి మాత్రం కాకుండా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని జిల్లా పార్టీ నిర్ణయం మేరకు ఈసారి పోటీలో ఉండాలని నారాయణకేడ్ కార్యకర్తలు నాయకులు ఆవేశంలో చర్చించడం జరిగింది మనకున్న శక్తి మెరుకు సాధ్యమైనంత వరకు అన్ని మండలాలు జడ్పిటిసి స్థానాలకు అట్లే సాధ్యమైనంత వరకు ఎంపిటిసి స్థానాలకు కచ్చితంగా పోటీలో నిలవాలని కార్యకర్తలకు సూచనచేస్తు గెలుపోటములు సహజం అయ్యితే ఎర్రజెండా పార్టీని ప్రతి గుడిసెకు ప్రతి వాడకు తీసుకెళ్లే విధంగా ప్రచారం నిర్వహించడానికి ఈ ఎన్నికలు దోహదపడతాయన్నారు మనం శక్తిని మరిచిపోయి పనిచేస్తున్నాం మన కున్న వ్యక్తులు చాలా ప్రాముఖ్యమన్నారు రిజర్వేషన్ కేటాయించిన అనంతరం అభ్యర్థులను కూడా కేటాయించుకోవడం జరుగుతుందన్నారు ప్రజలు కూడా ఆలోచన చేయాలి ఎందుకంటే ఎర్రజెండా అనేది అధికార దాహంతో పని చేసేది కాదు ప్రజల క్షేమమే ధ్యేయంగా కార్మిక కష్టజీవులు క్షేమమే ధ్యేయంగా నిరంతరం అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ అన్నారు అందుకోసమని ప్రజల కోసం పనిచేసే సీపీఐ నీ అందుకని ప్రజలందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో పార్టీ నాయకులు చిరంజీవి పుప్పాల అశోక్ సిహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు




## నాగాలాండ్ కోహిమా రాజధానిలో గిరిజన బిడ్డకు ఘన స్వాగతం

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా అనంతగిరి వాసి గిరిజన ప్రాంత గిరిజన బిడ్డ కేంద్ర కాఫీ బోర్డ్ మెంబర్ శెట్టి. రాజు కు ఇదివరకే నరేంద్ర మోడీ ప్రభుత్వం తన సేవలను గుర్తించి తనకు కేంద్ర కాఫీ బోర్డ్ మెంబర్ గా ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. కాగా వెను వెంటనే నాగాలాండ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కాఫీ సాగు పై అధ్యయనం, సమావేశానికి గాను పిలుపు వచ్చింది ఈ మేరకు ఆయన ప్రయాణమయ్యారు నాగాలాండ్ రాష్ట్రంలో కోహిమా రాజధాని తిమ్మాపూర్ విమానశ్రయానికి దిగగానే రాత్రి 11గంటలకు గేటు వద్ద నాగాలాండ్ కాఫీ బోర్డ్ డి డి మేడం కండువా కప్పి బొక్కా ఇచ్చి ఆహ్వానం పలికారు. మరుసటి రోజు సమావేశంలో జార?ండ్ ముఖ్యమంత్రి ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సమావేశం అనంతరం ప్రత్యేకంగా రాజు కండువా కప్పి అభినదించారు. ఈ కార్యక్రమానికి కాఫీ బోర్డ్ సి ఇ ఓ కుర్మారావు, కాఫీ బోర్డ్ చైర్మన్ దినేష్ కుమార్, కాఫీ బోర్డ్'మెంబర్'కురుసా .ఉమామహేశ్వరరావు, కేంద్ర కాఫీ బోర్డ్ కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

## నారాయణ గ్రంథ పారాయణం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గురువారం వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో అనకాపల్లి మాధురి సావిత్రి పర్యవేక్షణలో నారాయణ గ్రంథము పారాయణం నిర్వహించారు. వాసవి అమ్మవారికి యాలకుల దండలతో అలంకరించి మహిళా సభ్యులు నారాయణ గ్రంథం పారాయణం లో పాల్గొన్నారు.



## ఎస్సీ కాలనీలో ఘనంగా భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 4**

ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ లోని బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో చదిరం రాజు నీలా చదిరం సదానందం జమున చదరం శ్రీనివాస్ సుశీల చదరం బిక్షపతి సరిత ఇమ్మడి రఘు మమత చదిరం బిక్షపతి మేఘనలు కుంకుమ పూజలో పాల్గొన్నారు



## పి.ఎస్.పేట శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో లక్షపత్రి పూజలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

విఘ్నేశ్వర దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పి.ఎస్. పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన హ్రశ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా రోజైన గురువారం భక్తులు దీక్షాపరులుచే లక్ష పత్రి మారేడు దళములతో పూజలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో దీక్షాపరులైన బ్రాహ్మణోత్తములచే స్మార్త ఆగమ శాస్త్ర ప్రకారం లోక రక్షణార్ధం లోక కళ్యాణార్ధం భాద్రపద శుద్ధ ద్వాదశి, గణపతి నవరాత్రులు సందర్భంగా పుణ్య దంపతులు, దీక్షపరులు, భక్తులచే పురుషసూక్త విధానాల్లో మహన్యాస పూర్వక లక్ష బిల్వార్చన నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సర్వ శ్రేయోభివృద్ధికి నియమిత భక్తులు, గణేష్ మాలాధారణ స్వాములచే వేకువజామునే లక్ష్మి గణనాథుడికి పురుష సూక్త విధానాల్లో పంచామృతములు, ఫలోదక అభిషేకములు, సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులబుడగు శ్రీ లక్ష్మి గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ, స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, పుణ్య దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి"కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ - బుర్ర సుధారాణి పుల్లారెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 4**

మునగాల:మండలపరిధిలోని కోదండరామాపురం.గ్రామంలోని. ఎస్సీ కాలనీ లో అంబేద్కర్ యువ స్టార్స్ యూత్ ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి.అనంతరం బుర్ర సుధారాణి పుల్లారెడ్డి దంపతులు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ. గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారని అదేవిధంగా రేపు జరగబోయే నిమజ్జనా కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశ సమగ్రతకు శాంతి చేహాలని ఇలాంటి పండుగలు మతసామరస్యానికి ప్రతికని రాజకీయాలకు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో సనాతన ధర్మాన్ని పాటించాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. పోలీస్ శాఖ వారు సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని. ఇప్పటికే. వివిధ శాఖల అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారని. ఆ గణనాథుడు దీవెనలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అన్నారు .. ముందుగా విగ్రహ దాతలు సుధారాణి పుల్లారెడ్డి దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు పూల బోకే తో స్వాగతం పలికి. తదుపరి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమానికి అతిథిగాహాజరైన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ ను. సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు,ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన. గుండెపంగు. బిక్షం.తిరపయ్య వేణు మహేష్ .ఉదయ్. చరణ్ . సాత్విక్.వినయ్ . వికాస్ . సుశాంత్.జగదీష్ .ప్రతాప్.సాయి వికాస్ శ్రీను. మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## భారత్ నగర్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**నీలగిరి వార్త, కొండ మల్లేపల్లి:**

స్థానిక కొండపల్లి పట్టణంలోని భరత్ నగర్ కాలనీ వినాయక మండపం వద్ద చందా వెంకటేశ్వర్లు లలిత దంపతుల సహకారంతో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. అన్నదానం మహాదానం అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సలహాదారు యుగంధర్ రెడ్డి, ఆలంపల్లి నరసింహ, వడిత్య దేవేందర్, మాడుగుల యాదగిరి, కోడిదల వెంకటయ్య, పంగ మల్లయ్య, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్ పేదవాడికి ఒక గొప్పవరం

### పాడేరు లో అన్న క్యాంటీన్ కోసం భూమి పూజ

### పేదవాడికి ముద్దేడు అన్నం ఇవ్వడమే అన్న క్యాంటీన్ లక్ష్యం గిడ్డి ఈశ్వరి

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



పాడేరు జిల్లా కేంద్రంలో జిల్లా నలుమూలల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కావచ్చు, వివిధ ప్రాంతాల నుండి పలు పనుల పై నిత్యం ప్రజలు వస్తుంటారని వారి కనీసనికి అంటే పేదవాడికి ముద్దేడు అన్నం పెట్టడం కోసమే అన్న క్యాంటీన్ లక్ష్యమనీ పాడేరు నియోజక వర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం ఆమె స్థానిక అంబేత్కర్ కూడలి రైతు బజారులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పేదవాడికి ముద్దేడు అన్నం ఇవ్వడమే అన్న క్యాంటీన్ లక్ష్యమని, కూలీ పని చేసే పేదవాడు రూ 5 /- ఇచ్చి మనసారా భోజనం చేసి ఆకలి తీర్చుకుని మళ్ళీ తనపని తను చేసుకొంటాడని, అదే సాధారణంగా హెుటల్ లో వెళ్ళి భోజనం చేయాలంటే రూ 100/- అవుతుందని రోజంతా కష్టపడితే తప్ప అంతా వచ్చే పరిస్థితి లేదని అందుకే పేదవాడి ఆకలి తీర్చడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు పర్యటనలో బాగంగా ఇక్కడ పరిస్థితి అర్థం చేసుకొని మంజూరు చేశారని అన్నారు.అన్న క్యాంటీన్ పేదవాడి కి ఒక గొప్ప వారంలాంటిదన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు కుడ కృష్ణ రావు, కె వెంకటరమణ, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ డి వెంకట రమణ, తేదేపా నాయకులు బొర్రా నాగరాజు, బొర్రా విజయ రాణి, మణి బుక్క జగదీష్, కుమారి,గంగాపూజరి. శివ, కిల్లు. వెంకట్రత్నం,జనసేనా నాయకులు కె పద్మ, బి.దివ్యలత ఈ ఈ దక్షిణమూర్తి, డి ఈ ప్రమీల, జె ఈ అప్పారావు, తహసిల్దార్ తో పాటురెవిన్యూ సిబ్బంది తో పాటు తెదేపా, జనసేనా, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు .

నీలగిరివార్త
సంపాదకీయం

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్ధంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు– 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ– మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ– రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం

### అందుకే జిఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
### హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
### లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
### గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
### ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
### జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు4నీలగిరి వార్త ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు–సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్య్రం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్‌టీ–లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు– అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోడీ పిలుపునిచ్చారు.

# జిఎస్టీ భారాలతో తప్పుదోవలో కేంద్రం

### ఈ మాత్రం సంస్కరణలకు ఎనిమేదేళ్ల కాలయాపన
### ఘాటుగా వమర్శలు చేసిన చిదంబరం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్4నీలగిరి వార్త ప్రతినిధి**

వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు–తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు–కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు.
తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్‌ఎంఈ లపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు. మంచి సులభతర పన్ను కాస్తా వృద్ధిని అణిచివేసే పన్నుగా మారుతుందని తాము అప్పట్లోనే హెచ్చరించామని తెలిపారు. ఆలసయంగా అయినా కొంత సడలింపు ఇచ్చినా, పూర్తిస్థాయి సంస్కరణలకు అవకాశం ఇవ్వలేదన్నారు.

# ట్రేడ్ టారిఫ్స్ తీరు దారుణం

### కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు
### అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం

**బీజింగ్,సెప్టెంబర్4నీలగిరి వార్త ప్రతినిధి**

భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు– వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ– తీవ్ర చర్చనీయాంశమైంది.

# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

### అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం - 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు

**హైదరాబాద్,సెప్టెంబర్4నీలగిరి వార్త ప్రతినిధి**

గణేశ్ మహానిమజ్జానానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు–, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు– చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్‌ఎంసీ పేర్కొంది.

# పాత లెక్కలు తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి

## - పేద ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులకు బిల్లుల తో సహా పైసా పైసా లెక్క చెప్పాలి

## - అహ్మద్ గుడా రెండు పడకల లబ్ధిదారులు

**అహ్మద్ గుడా నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్**





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అహ్మద్ గూడ రెండు పడకల లబ్ధిదారులు గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు మాట్లాడుతూ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్ల పేరిట అధికారులు హడావిడి చేయటం పై అభ్యంతరం తెలిపారు. గత సంవత్సరం కాలం నుండి 41 బ్లాక్ లలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కమిటీల ద్వారా దాదాపు ఒక్కొక్క బ్లాక్లో ఆరు లక్షల నుండి 8 లక్షల రూపాయలు మెయింటెనెన్స్ పేరిట వసూలు చేసి సదరు డబ్బులకు అన్ని బ్లాక్ లలో లెక్కలు అప్పజెప్పి , ఆయా బ్లాకుల్లో లెక్కలు సరిగా ఉన్నాయని ఎన్వోసీ తీసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు నూతనంగా జరగబోయే ఎలక్షన్లలో పాల్గొనాలని హెచ్చరించారు. అంతేగాని పాత లెక్కలు తేల్చకుండా ఎలక్షన్స్ కి పోవడం సరికాదని, అధికారులు ఒకటికి రెండుసార్లు సదరు విషయంపై ఆలోచన చేసి ఎలక్షన్లను వాయిదా వేయాలని కోరారు. లబ్ధిదారులు నర్సింగ్, సందీప్, పెంటన్న, రాజు, కుమార్ ,మాట్లాడుతూ ఇటీవల జిల్లా కలెక్టర్ రెండు పడకల హౌసింగ్ ను సందర్శించినప్పుడు 16 అంశాలను లబ్ధిదారులు ప్రతిపాదించినప్పుడు వాటిల్లో ఏది నెరవేర్చకుండా కేవలం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్లు ఒక్కటే పరిగినిలోకి తీసుకోవడం ఏందని ప్రశ్నించారు. కొన్ని బ్లాక్లలో సెల్లార్ లోకి నీళ్లు చేరి లిఫ్ట్ పనిచేయడం లేదని, తొమ్మిదవ అంతస్తుల్లో పగుళ్ళ ఏర్పడి ఫ్లాట్ లోని సామాన్లన్నీ పాడైపోతున్నాయని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇన్ని సమస్యలు తీర్చకుండా, గతంలో వసూలు చేసిన డబ్బులకు లెక్కలు తేల్చకుండా ఎలక్షన్లో ఏంటని, ఇలాంటి ఎలక్షన్లు జరిగితే ప్రజలకు ఏ మొరుగుతుందని అన్నారు.

# 20,500 కు గణపయ్య లడ్డును కైవసం చేసుకున్న కొత్తపల్లి మానయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మాదిరెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం -2 యూత్ ప్రెసిడెంట్ వినోద్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులులి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భజన మండలి పాల్గొని నిష్టగా నవరాత్రులు భక్తితో తొమ్మిది రోజులు భజన కార్యమాలు నిర్వహించి చివరిరోజు పవిత్రమైన పెద్ద లడ్డు కొత్తపల్లి మానయ్య . 20,500 చిన్న లడ్డు మొల్లయోల్లా కాంతం 20000 రూపాయలకు నవరాత్రులు పూజాలందు కున్న లడ్డున్ని కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రాములు, రవి,ఆనందం,గోపాల్, బాలయ్య, పరమయ్య,అంజి, రాజు,నాగేష్,ప్రసాద్,పాండు,అనిల్, సాయి,శ్రీధర్, రాజు, నిక్కీ, హ్యాపీ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు



# ఈఓ కిల్లారి రాజేష్, రవితేజలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



పశుసంవర్ధక శాఖ 1962 వెటర్నరీ డిపార్ట్మెంట్ భవ్య సంస్థ లో ఉద్యోగాల అతి తక్కువ ధరకే ఇస్తామన్న పద్ధతిలో ఆదివాసి నిరుద్యోగ యువతకు ఓ ఈ కిల్లారి రాజేష్, హెచ్ ఆర్ రవితేజలు వ్యవహరిస్తున్నారని, చింతపల్లి లొకేషన్ లో డాక్టర్ ఉద్యోగానికి కొంత డబ్బులు ఫోన్ పే, మరి కొంత డబ్బు లిక్విడ్ కేస్ ఇచ్చిన కూడా ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారని, అదేవిధంగా గతంలో చింతపల్లి లొకేషన్ పనిచేసిన పెరవేట్ కు డబ్బులు అడగడం వల్ల ఇవ్వనందున ఉద్యోగం నుండి తొలగించి ఉన్నారని, అదేవిధంగా పెదబయలు మండలం పైలెట్గా పనిచేస్తున్న వ్యక్తిని కూడా అదే చేశారని, వీరిపై చర్యలు తీసుకోవాలని అనేకమార్లు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రకటనలు వచ్చినా కూడా వాటిపై కనీస చర్య తీసుకోవడం లేదని వారన్నారు. నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేలాది రూపాయలు వసూలు చేస్తూ, డబ్బుకు ఆశపడి 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న వారికి ఏ కారణం లేకుండా డ్యూటీ నుండి మానిపించి డబ్బులు ఎవరు ఎక్కువ ఇస్తే వారికి ఉద్యోగాలు ఇప్పిస్తున్న రాజేష్ రవితేజలపై ఆ సంస్థ యజమాన్యం చర్యలు తీసుకొని, ఉద్యోగాల నుండి తొలగించిన వారికి మళ్లీ కంటిన్యూ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# వికారాబాద్ జిల్లాలో సాగునీటి వనరులను పెంపొందించాలి

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్

**తాండూరు, సెప్టెంబర్ 4 :**



తెలంగాణ ముఖ్యమంత్రిగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు సంతోషస్తున్నాం. మన జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం. ఈ లేఖ వెనక రాజకీయ ఉద్దేశ్యాలు లేవని స్పష్టంగా తెలియజేస్తున్నాం. ఓ రైతు బిడ్డగా తమరికి నేను లేఖ రాస్తున్నాను. మా ఆలోచనలు మీతో పంచుకోవాలని భావిస్తున్నాను. అమ్మ కూడా అడగనిదే అన్నం పెట్టదు. అందుకే వికారాబాద్ జిల్లా వాసిగా మిమ్మల్ని అడుగుతున్నాం. జిల్లాలో సాగునీటి వనరులను పెంపొందించడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను తమ్మిడిహట్టి దగ్గర నిర్మించి చేవెళ్ల, వికారాబాద్ వరకు నీళ్ళు తెస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. అయితే అంతకంటే ముందు జిల్లాలో సాగు నీటి వనరుల పెంపు కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. వికారాబాద్ జిల్లా తెలంగాణలోనే వెనకకు నెట్టివేయబడిన జిల్లా. నిర్లక్ష్యానికి గురైన జిల్లా. ఎలాంటి తాళాన్నైనా.. రాజకీయమనే తాళం చెవితో తీయవచ్చు. అలాంటి తాళం చెవి ఇప్పుడు వికారాబాద్ జిల్లాకు దక్కింది. జిల్లాలోని సమస్యల పరిష్కారానికి ఇదే సరైన సందర్భమని మీకు గుర్తు చేస్తున్నాను. ప్రధానంగా ఈ రోజు సాగునీటి రంగంలో జిల్లాకు ఏ విధంగా న్యాయం చేయవచ్చనే దానిపై ముఖ్యమంత్రిగా మీరు ఆలోచన చేయాలని కోరుతున్నాను. జిల్లాలో 9200 ఎకరాలు ఆయకట్టు గల మధ్య తరహా ప్రాజెక్ట్ కేవలం ఒకే ఒక కోటపల్లి ప్రాజెక్ట్ మాత్రమే ఉంది.ఇది 14000ఎకరాలు ఆయకట్టు ను పెంచాలని దానికి సరిపడా నిధులు కేటాయించాలి.ఈ ప్రాజెక్ట్ నిర్వాహణ లోపభూయిష్టంగా ఉంది. ఇందుకు ఒక ప్రతేక అధికారిని నియమిచాలి, కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఇక సర్పన్ పల్లి, లక్నాపూర్, జుంటుపల్లి చిన్నతరహా ప్రాజెక్ట్ ల నిర్వాహణ అంతంతమాత్రంగానే ఉంది. వ్యవసాయ ఆధారిత జిల్లా వికారాబాద్. సాగునీరు అందించడానికి అదనపు వనరులు ఎలా సమకూర్చుకోవచ్చనే దానిపై సమగ్ర నివేదిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మన జిల్లాలో ప్రధానంగా మూసీ, కాగ్నాలాంటి నదులు ప్రవహిస్తున్నాయి. వికారారాబాద్, నవాబుపేట మీదుగా మూసీ ప్రవహిస్తున్నా... క్యాచ్ మెంట్ ఏరియా కారణంగా మూసీ నదిపై ఎలాంటి చెక్ డ్యాంలు కూడా కట్టలేని పరిస్థితి. హైదరాబాద్ మహానగరంలో మూసీ నదిని ప్రక్షాళన చేయాలన్న ఆలోచన మంచిదే కానీ మూసీ ఎగువ భాగంలో ఉన్న రైతులకు మీరు ఏ విధంగా లబ్ధి చేస్తారనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నా. ఇక ధారూరు, తాండూరు, యాలాల, బషీరాబాద్ మండలాల మీదుగా ప్రవహించే కాగ్నా నది జలాలు భారీ వర్షాలు కురిసిన సందర్భంలో వృధాగా కర్ణాటకకు వెళు తున్నాయి. ప్రతియేటా 14 టీఎంసీల నీరు కర్ణాటకకు వెళ్తున్నట్లు అంచనా. కాగ్నా నదిపై సాగునీటి ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేస్తే వృథాను అరికట్టవచ్చు ఇక్కడ 6 టీఎంసీల రిజర్వాయర్ ను నిర్మిస్తే ఇక్కడ రైతు లు సుబిక్షంగా ఉండే దిశగా తమరు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వికారాబాద్ జిల్లా వరకు పొడగించాలని కోరుతున్నాం. కొడంగల్ నియోజకవర్గాన్ని ఆనుకొని ఉన్న మండలాలకైనా కనీసం ఎత్తిపోతల పథకం నీళ్లు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలని మనవి చేస్తున్నాను. తమరు ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కు పక్కనే ఉన్న యాలాల, ధారూరు, తాండూరు మండలాలకు సాగు నీరు అందించడానికి అవకాశముంది. ఓ రైతు బిడ్డగా రాసిన లేఖకు ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నాను. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలను, ఎంపీలను పిలిచి... వికారాబాద్ జిల్లాలో సాగునీటి వనరుల పెంపుపై ఆలోచన చేసి ప్రతిపాదనలు రూపొందించాలని కోరుతున్నాను. వీటన్నింటిని డిమాండ్లుగా చెప్పడం లేదు... కేవలం విన్నపాలుగానే భావించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పాలమూరు - రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా లక్ష్మీదేవిపల్లిలో నిర్మించాల్సిన రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాకుండానే గత ప్రభుత్వం చేతులెత్తేసింది. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణమే లేకుండా ప్రాజెక్ట్ పూర్తయ్యిందని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి పరిగి నియోజకవర్గానికి నీళ్లు అందించాలని కోరుతున్నా.

# వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**స్టార్ త్రినేత్రం, వనస్థలిపురం :**




వనస్థలిపురం డివిజన్ సచివాలయ నగర్ లో వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. వనస్థలి కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 5000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శంకరపు చంద్రమౌళి, కోశాధికారి కొప్పిశెట్టి సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ చింతపల్లి ధనబాబు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మూలమాడ గ్రామం నుండి మాజీ సర్పంచ్ తో పాటు బిజెపి నుండి టిఆర్ఎస్ లో భారీ చేరికలు

## మాజీ మంత్రి మహేశ్వరి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేరిక

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబు పేట్ మండలం మూలమాడ గ్రామం నుండి బిజెపి పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలో వలసలు మొదలయ్యాయి . మూలమడ గ్రామం నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ లో చేరడంతో పార్టీకి మండలంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ మూలకర్త కెసిఆర్ తెలంగాణను తీసుకొచ్చి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహా గొప్ప నేతని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలకు ప్రజలు మోసపోయారని అందువలనే ఆరు గ్యారెంటీ లని జూట మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం తొందరలోనే ఉందని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా బిజెపిలో ఎలాంటి ఉపయోగం లేని కారణంగా మళ్ళీ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని. పేర్కొన్నారు పార్టీని వద్దనుకున్న వెళ్లిన నాయకులు కార్యకర్తలు మళ్లీ వాటి గురించి తెలుసుకొని పార్టీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అదేవిధంగా మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మంచి పట్టు ఉందని వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కిందికి ఎక్కడ ఉన్నాను. గ్రామాలలో నాయకులు లేకున్నా ప్రజల్లో మాత్రం కెసిఆర్ నిల్చున్నాడని ప్రతి ఇంట్లో కేసీఆర్ కు ఓటేసే ఓటరు ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగేందర్ గౌడ్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి కార్మిక విభాగ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్ . ఎక్మామిడి మాజీ ఎంపీటీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి. పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులు అప్సర్ ఖాన్, ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రాజు ,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఫిర్దోసా?న్, రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి ,ఆఫీస్ సెక్రటరీ ముకుంద రెడ్డి ,ఆధ్వర్యంలో మూలమల గ్రామం నుండి మాజీ సర్పంచ్ సొసైటీ చైర్మన్ సుభాన్ రెడ్డి ఆధ్వర్యంలో బంటారం శ్రీనివాస్ రెడ్డి .బంటారం కమాల్ రెడ్డి. బంటారం దయాకర్ రెడ్డి. సిహెచ్. సత్తయ్య . సిహెచ్ స్వామి. కే పాపిరెడ్డి .రసమల్ల అనంతయ్య. తాతంపల్లి కిష్టయ్య. ముష్టి శ్రీనివాస్. కందాల అమృత రెడ్డి .ఎం సుధాకర్. బిజెపిని వీడి బీఆర్ఎస్ లో చేయడం జరిగింది.



# మహానగరంలో మిన్నంటిన గణపతి సంబురాలు!!

**విశాఖపట్నం నీలగిరి వార్త ప్రతినిధి**



మహా విశాఖ నగరపాలక సంస్థలో ప్రధమ దేవుడు లంబోదరుని శరన్నవరాత్రి ఉత్సవాలు మిన్నంటుతున్నాయి.అడుగడుగునా గణనాధులు సందడి చేస్తున్నారు.యువజన సంఘాల భాగస్వామ్యం తో బొజ్జ గణపయ్య పూజలందుకుంటున్నారు.చిన్న పిల్లలు నుంచి పెద్దలు దాకా వినాయకుడి సేవలోనే లీనమయ్యారు.పారిశ్రామిక వాడ 62 వ వార్డు కు చెందిన మల్కాపురం సమీపాన ప్రకాష్ నగర్ బీశెట్టి వారి వీధిలో ఎలుకవాహనుడి సంబురాలైతే అంబరాన్నంటాయి. శ్రీ శ్రీ శ్రీ బాలమిత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ఉత్సవాలు ఏడోరోజుకు చేరుకున్నాయి.మంగళవారం రాత్రి ఈ మందిరంలో ప్రత్యేక దీపారాధనజరిగింది.శివలింగం,ఓంకారం, గణనాథుని నమూనాలలో విరజిమ్మిన దీపపు ఒత్తుల వెలుగుల్లో స్వామి వారు కనువిందు చేసారు.ఈ సుందర దృశ్యాలను వీక్షించేందుకు భక్తి జనం పోటెత్తింది.రానున్న శనివారం నాడు ఇక్కడి గణేశుని శోభాయాత్ర జరపడానికి కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.



# హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త**




మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆటోనగర్ లో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ లయన్స్ క్లబ్ ప్రతినిధి పి.ఎస్.ఎన్. రాజు, డీఎస్పీ సుధీర్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోకూరి. శ్రీనివాస్ బాబు, సభ్యులు ప్రత్యేక అతిథులతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 6000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, యజమానులు క్లీనర్లు, స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకట్రామ్, ట్రెజరర్ కృష్ణారెడ్డి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి జోలికి వస్తే ఎంతటి వారైనా సహించేది లేదు: రమావత్ లాలు నాయక్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



గిరిజన జాతి తెగల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని, మాజీ ఎంపి సోయం బాబురావుని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్ డిమాండ్ చేశారు. లాలూ నాయక్ మాట్లాడుతూ మా లంబాడి బిడ్డలు ప్రకృతిని నమ్ముకొని కష్టపడి పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవించే గిరిజన తెగల మధ్య రిజర్వేషన్ చిచ్చులు పెట్టి వారి మధ్య తగాధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని సోయం బాబు రావు, తెల్లం వెంకట్రావు అదే విధంగా కొంతమంది కలిసి వివిధ రకాల కుట్రలు చేస్తున్నారని లాలు నాయక్ అన్నారు. బంజారా సమాజం ఎంతో పురాతనమైన చరిత్ర ఉందని బంజారా సమాజంకు రిజర్వేషన్ ఇచ్చిన ఇందిరా గాంధీ గారిని కాంగ్రెస్ పార్టీని అవమానించే విధంగా వారు సుప్రీంకోర్టులో బంజారాలను తొలగించాలని కుట్ర చేస్తూ కేసు వేయడం అనేది కాంగ్రెస్ పార్టీకే అవమానమని అన్నారు. ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లమ్ వెంకటరావు, గారిని ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబూరావు గారిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షణీయం

- మున్సిపల్ కమిషనర్ సిఏచ్. హన్మంత రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మట్టి గణేష్ విగ్రహం వద్ద మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ తన తల్లిదండ్రులు సోమగాని రమణయ్య కమల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగి ప్రసాద్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా పర్యావరణ పరిరక్షణ కోసం మోదుగు ఆకులతో తయారుచేసిన విస్తారాకులు వాడటం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గణేష్ నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిమజ్జనానికి మునిసిపాలిటీ తరపున అన్ని ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇ.ఇ.కిరణ్ , డి ఈ సత్య రావు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి,టిపిఓ సోమయ్య ,సీనియర్ అసిస్టెంట్ మాధవి, ఏ.శ్రీను ,జూనియర్ అసిస్టెంట్లు యండి.గౌసుద్దీన్ ,ఇండ్ల మనోజ్ యాదగిరి,శివ శంకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లు, మున్సిపల్ కాంట్రాక్టర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నవరాత్రుల్లో భాగంగా చివరి రోజు అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జున సీతారామ స్వామి దేవాలయం నవరాత్రులలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆలంపల్లి నరసింహ, వడ్తే దేవేందర్ , ఆర్థిక సహాయంతో వందలాది మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారని ప్రెసిడెంట్ ఇడం రాములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులలో భక్తులకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నరసింహ, వడ్డే దేవేందర్, హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడం రాములు,ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, డిసి పగిడిమర్రి రఘు రాములు , తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,నక్క వెంకటేష్ యాదవ్ నేతాల వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## మిర్యాలగూడను సందర్శించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ ప్రజాప్రతినిధులు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 4**

, బాలల స్నేహ పూర్వ గ్రామ పంచాయతీ టీమ్ అంశంపై ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ కి చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారుల టీమ్ తో పాటుగా %బ+×=ణ% ఫ్యాకల్టీ శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీలోని గ్రామ పంచాయతీ భావనమును, అంగన్వాడీ కేంద్రమును, పల్లె ప్రకృతి వనమును, కంపోస్ట్ షెడ్ ను, వైకుంఠ దామాన్ని సందర్శించారు. బాలల స్నేహ పూర్వ గ్రామ పంచాయతీ టీమ్ విభాగం లో 2021-22 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి లో బహుమతి గెలుచుకునుటకు గ్రామ పంచాయతీ లో చేసిన లక్ష్య సాధాన పనులగురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమం లో %ఙశ్రీూ% మిర్యాలగూడ, మండల ప్రత్యేక అధికారి మిర్యాలగూడ, ఎంపీడీఓ శేషగిరి శర్మ, మిర్యాలగూడ, ఎంపీఓ, ఏపీఓ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ యొక్క మిగతా శాఖల అధికారులు, మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మార్కెట్ నందు మాడుగుల నవీన్ ఆద్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

లడ్డు వేలం పాటలో 27,116/- కు లడ్డు దక్కించుకున్న బండారు నర్సిరెడ్డి



వ్యవసాయ మార్కెట్ నందు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడ్గుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద తొమ్మిదవ రోజు జరిగిన పూజా కార్యక్రమంలో పలువురు వ్యాపారులు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగాని రాంబాబు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి మహా హారతి అగర్బత్తిని వెలిగించారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. తొమ్మిది రోజులు వినాయక స్వామి వద్ద పూజలు అందుకున్న శివలింగ ఆకృతిలో ఉన్నటువంటి 25 కేజీల లడ్డును వేలంపాట వేయగా మార్కెట్ కు చెందిన వ్యాపారి కమిటీ సభ్యులు బండారు నర్సిరెడ్డి 27116/- రూపాయలకు వేలంపాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. వారికి ఉత్సవ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది శ్రీనివాస్, సజిద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బూడిద శ్రీశైలం, బజ్జూరి శ్రీనివాస్, శివ, నాగేశ్వరరావు, సంతోష్, నాగరాజు, సురేష్ ,వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, అయ్యప్ప, శ్రీనివాసు, శ్రవణ్,మాడుగుల రుక్మాధర్, మాడుగుల సోనాచందర్, మాడుగుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## వినాయకుడి ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదు

ఎన్ఎస్పి కెనాల్ వద్ద వినాయకుల నిమజ్జనానికి అనుమతులు లేవు

ఎస్సై ప్రవీణ్ కుమార్ మునగాల మండలం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్తబీ సెప్టెంబర్ 4**



మునగాల:వినాయకుడి నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు.నిబంధనలను అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.నిమజ్జన సమయంలో చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని సూచించారు.అదేవిధంగా మునగాల మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద వినాయకుల నిమజ్జనాలకు అనుమతి లేదని ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని ఎస్సై సూచించారు.మండల ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలను నిర్వహించాలని ఎస్సై సూచించారు.

## ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవ ముగింపు వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతీయ జీవిత బీమా సంస్థ ఆవిర్భావ దినోత్సవ ముగింపు వేడుకలు గురువారం సాయంత్రం దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ ఒకటో తేదీ ఎల్ఐసి 68 వసంతాలు ముగించుకొని 69 వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా వివిధ కార్యాలు కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది. ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏజెంట్లకు మరియు సిబ్బందికి అటల్ పోటీలు నిర్వహించడంతోపాటు ప్రముఖ పాఠశాల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖ పోటీలు కూడా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు వేడుకలో బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహాన్ అధ్యక్షత వహించారు.

ఇన్సూరెన్స్ ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ ని కేంద్ర ప్రభుత్వము తొలగించటం చాలా శుభసూచికంగా ఆయన ప్రస్తావించటం జరిగింది. పాలసీదారులపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వము ఈ మంచి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశం అనంతరం పోటీలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు వివిధ ఏజెంట్స్ యూనియన్లు కూడా పాల్గొనడం జరిగినది.




## యాదవ్ సంఘం సేనఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 4**



మునగాల: మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గణనాధుని నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి అనిత ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం గొప్పతనం అని అలాంటి ఆకలి తీర్చే అన్నదాని కార్యక్రమం అన్ని నిర్వహించిన సోదరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ నల్లమాద మన్సూర్, మాజీ సర్పంచ్ఎస్కే సైదా, వార్డు మెంబర్లు బొల్లం ఎల్లయ్య, బొల్లం సత్యనారాయణ, బొల్లం ఉప్పలయ్య, ఎల్లావుల మల్లయ్య, భూతం వెంకన్న, వెంపటి బ్రహ్మం, ధైర్య సైదులు, ఎస్కే ఖాదర్, దాసరి గురవయ్య, దాసరి సైదులు, కోడి సైదులు, నలమాల సైదులు, బొల్లంనాగయ్య, బొల్లం అంజయ్య, బొల్లం సైదులు, ఎస్కే రసూల్, కొల్లు విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

- ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు
- తక్షణమే యూరియా కొరత తీర్చాలి
- రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 4**

రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటు నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వర రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన రావిరాల నాగరాజు ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని వృత్తిలో పనిచేస్తున్నందుకు గర్వపడాలని దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో ఎస్ ఏ ఇంగ్లీష్ పనిచేసిన రావిరాల నాగరాజు గత నెల 31న ఉద్యోగ వివరణ పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గురువారం ఉద్యోగ విరమణ సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీహెచ్ఎస్ బాలుర హెచ్ఎం చేరుపెల్లి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాతృనాయక్ మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని మనసుకు కాదని తెలిపారు. నాగరాజు విధి నిర్వహణలో ఉన్నతమైనటువంటి విలువలతో పని చేశారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ తమ సర్వీస్ బుక్స్ ను ఆయన స్వహస్తాలతో రాసి సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిహెచ్ఎం లు మాట్లాడుతూ మితభాషి చిరు దరహాసి అయినటువంటి నాగరాజు అందరి ఆదరాభిమానాలతో పాటు ఉత్తమ సేవలు అందించాలని తెలిపారు. జ్యోతి ప్రజ్వలన గావించి తల్లిదండ్రుల దీవెనలు తీసుకున్న అనంతరం ఆయన ప్రసంగిస్తూ తన తల్లిదండ్రులను తన కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేబాక నరసింహారెడ్డి , బక్కయ్య , నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయులు నాళ్ల గోవర్ధన్ , హబీద్ అలీ, సంతోష్ రెడ్డి, కర్నాటి పండరినాథ్, ఆర్. వెంకటేశ్వర్లు, (ఆర్. వి. టి) వివిధ యూనియన్ నాయకులు జిల్లా బాధ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

26 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలగాని కృష్ణ గౌడ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 26 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలగాని కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం మామిళ్లగడ్డలో మెయిన్ రోడ్ వినాయక మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో తొమ్మిది రోజులు వినాయక మండపం వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించమని, అన్నదాన దాతలు జేశిడి రేవంత్ రెడ్డి సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు.. నిమజ్జన కార్యక్రమంలో వార్డుకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, క్రమశిక్షణతో పోలీసు వారి సూచనలు పాటించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుర్రి వెంకన్న,ఎడ్ల వెంకన్న, కొమ్ములింగయ్య, అఖిల్ నాయుడు, చరణ్ తదితరులు పాల్గొన్నారు



# అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నీలగిరి వార్త / మిర్యాలగూడ/ సెప్టెంబర్ 4**

అన్ని రకాల జంతువుల సంక్షేమం, సంరక్షణకై మిర్యాలగూడ పట్టణం సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని (జంతు జననం నియంత్రణ కేంద్రం) ఏర్పాటు చేయడం సంతోషమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.

గురువారం మిర్యాలగూడ సమీపంలోని అవంతిపురం వద్ద సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు,స్టేరిలైజేషన్లు, జంతువులను సంరక్షించేందుకు అవకాశం ఉందని ,ముఖ్యంగా కుక్కల జనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు,కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశం ఉందని ,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషి చేస్తామని తెలిపారు .మిర్యాలగూడ పట్టణం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం శాండ్ బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదు లాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేవని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎన్జీవో తో ఒప్పందం చేసుకొని నల్గొండ మోడల్ లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు.ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు.కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని



చెప్పారు.ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రేబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్న వారందరూ టీకాలు వేయించుకోవాలని, కుక్కలకు ప్రతి సంవత్సరానికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలిటీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని, నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలని , చిన్నారులు ,పెద్దలు కుక్కల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డి ఈ, ఎమ్మార్వో, మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మునగాల గని యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల 27వ వార్షికోత్సవం

## 3000 మందికి సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించిన ఉత్తం పద్మావతి యువసేనవ్యవస్థాపక అధ్యక్షులు తోగటివేలాద్రి హైమావతి దంపతులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 4**



మునగాల:మండలకేంద్రంలోని, ముదిరాజ్ బజార్ లో, గని యూత్ ఆధ్వర్యంలో 27 వ వార్షికోత్సవ గణేష్ నవరాత్రి ఉత్సవములు సందర్భముగా, ఈరోజు ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగటి వేలాద్రి హైమవతి, వారి కుమారులు రాఘవేందర్ , మనోహర్ ఒక లక్షా ఆరు వేయిల రూపాయల, సొంత ఖర్చుతో, సుమారు మూడు వేల మందికి, మంత్రివర్యులు, శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు మన ప్రియతమ నాయకురాలు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి గారి పేరుమీదుగా, ప్రత్యేక పూజలు నిర్వహించి, యం,ఎల్, ఏ పద్మావతి రెడ్డి గారికి మంత్రి రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి 108 కొబ్బరి కాయలను నైవేద్యంగా సమర్పించి, తదనంతరము, సుమారు మూడు వేల మంది మహా అన్నదాన కార్యక్రమం, ఉత్తమ్ పద్మావతి , యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటి వేలాద్రి గారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మునగాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి మరియు మైనార్టీనాయకులు షేక్ పాషా, ఎల్లయ్య, వేట శివాజీ, గని యూత్ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు....

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సయ్యద్ సాదిక్

**మార్కాపురం నీలగిరి వార్త. ప్రతినిధి సెప్టెంబర్ 4**

మార్కాపురం నియోజకవర్గ జనసైనికులు కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శెట్టి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు పేరూరి రమేష్ షేక్ కాశింవలి( సోను) , బి కొండల్ ప్రజాపతి షేక్ తాజ్ హుస్సేన్ , డి కాశిం. నిశనం పాపయ్య , దుమ్మని చందు , నరాల నాగార్జున , కంచర్ల రామాంజనేయులు గౌడ్, కూడాల సురేష్ ,మరియు జనసైనికులు షేక్ బాదుల్లా,షేక్ షకూర్, కాశింవలి, బాషా, కరీం, బాబావలి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవి గుడి చంద్రగ్రహణం కారణంగా మూసివేత

**మార్కాపురం నీలగిరి వార్త. ప్రతినిధి ఆగస్టు 4**

శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవి దేవస్థానం మార్కాపురం 2025 సెప్టెంబర్ 7 ఆదివారము భాద్ర పద శుద్ధ పౌర్ణమి ఆ రోజున రాత్రి గం 09-56 నిమిషాలకు చంద్రగ్రహణము ఉన్నది. అందువలన ఆదివారము ఉదయం 11-00 గంటల నుండి దేవాలయం నందు దర్శనము నిలిపివేయబడును. తదుపరి తేది 2025 సెప్టెంబర్ 8 న సోమవారము ఉదయము 06-00 గంటల నుండి దేవాలయం సంప్రోక్షణ కార్యక్రమములు అనంతరము తదుపరి భక్తులకు దర్శనము అనుమతించ బడుననిఆలయ ఈ ఓ ఈదుల చెన్నకేశవరెడ్డి కార్యనిర్వహణాధికారి తెలిపారు.



# పదేళ్ళుగా పర్యావరణ గణపతి

**నీలగిరి వార్తా ప్రతినిధి మఠంపల్లి:**

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గత పదేళ్లుగా మట్టపల్లిలో పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టితో తయారు చేసిన గణపతిని పూజిస్తున్నారు. ఇక్కడి వేణుగోపాల స్వామి ఆలయం కళ్యాణ మండపంలో 35 సంవత్సరాలుగా గణపతి నవరాత్రులు నిర్వహిస్తుండగా 2015 నుంచి మట్టితో తయారు చేసిన విగ్రహానికి ఎలాంటి రంగులు వేయకుండా పసుపు కుంకుమలతోనే అర్చనలు చేపడుతునారు. ఈరోజు పూజా కార్యక్రమంలో మట్టపల్లి %వీ=ా% మంగ గారు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు %వీ=ా% గారికి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి గణపతిని శోభ యాత్ర నిర్వహించారు.





# రైతులకు పంపిణీకి సిద్ధంగా ఉన్న ఎరువులు

**బుచ్చయ్యపేట/ చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

బుచ్చయ్యపేట మండలంలో రైతులకు పంపిణీ కొరకు ఈ క్రింది తెలిపిన రైతు సేవా కేంద్రాలలో యూరియా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూరియా అవసరమన్న రైతులు రైతు సేవా కేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తగిన సొమ్మును చెల్లించి ఎరువులు పొందాలని సూచించారు.రైతులు ఆధార్ జిరాక్స్ కాపీ, వన్ బి కాపీ తీసుకొనికేంద్రాలకు వెళ్లాలని తెలిపారు.వడ్డాది రైతు సేవ కేంద్రం 12.015 మెట్రిక్ టన్నులు , పెద్ద మదీనా 10.035 మెట్రిక్ టన్నులు ,కే పి అగ్రహారం 9.900 మెట్రిక్ టన్నులు. యూరియా రాక ప్రారంభమైనందున ఇంకా చాలా రైతు సేవా కేంద్రాలకు రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో వస్తాయన్నారు. రైతులు యూరియా కొరకు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదనీ .ప్రస్తుతానికి ఎవరికైతే యూరియా వేసే దశలో చేను ఉందో వారు మాత్రమే యూరియా తీసుకోండి .తరువాత వేసే అవసరం ఉండే వారికి తర్వాత వచ్చిన లోడు నుండి తీసుకుంటే ఉత్తమమన్నారు.ఈ రైతు సేవ కేంద్రాలు కాకుండా ఇంకా తొమ్మిది రైతు సేవా కేంద్రాలకి రెండు మూడు రోజుల్లో ఎరువులు రావడం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ సాంకేతిక నిపుణులు సిఫారసు చేసిన మోతాదుల్లో మాత్రమే యూరియాని వాడవలెననీ .అధిక యూరియా వాడిన అనర్ధము.పురుగులు తెగుళ్లు ఉధృతి పెరుగునని సూచించారు.



# కమలా కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మార్కాపురం , సెప్టెంబర్ 4,నీలగిరి వార్త: ప్రతినిధి**

స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ పి.భువన సింధూజ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తదుపరి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ పి. భువన సింధూజ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశభవితను రూపుదిద్దే విధంగా మరియు జాతి నిర్మాణంలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంచి విద్యాబుద్ధులను అలవర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని తద్వారా సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎం.పీ. పుల్లయ్య గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడా తల్లి మొదటిది మొదటి గురువుగాను అదేవిధంగా ఉపాధ్యాయుని యొక్క పాత్ర ఈ సమాజంలో ఎంతో ఉన్నతమైనదని ఉన్నత విలువలతో ఉపాధ్యాయులు అందరూ కూడా కలిగి ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్

## 96 సీసీ కెమెరాలు ప్రారంభించిన కలెక్టర్

## సీసీ కెమెరాల ఏర్పాటుకు 10 లక్షల చెక్కు అందించిన వ్యాపారస్తులు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 4**

మిర్యాలగూడ పట్టణంలో శాంతిభద్రతలు కాపాడేందుకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన 96 సీసీ కెమెరాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుతాయని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు ముందుకు రావడం పట్ల వ్యాపారస్తులను అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ పట్టణానికి ముఖ్యమైన చౌరస్తాలలో ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన కేసు మిస్టరీని కూడా సీసీ కెమెరాల ద్వారానే నిందితుడిని గుర్తించామన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన కెమెరాలు జిల్లా కేంద్రంలో మానిటరింగ్ అయ్యేలా చేశామన్నారు. సీసీ కెమెరాల వల్ల కేసుల పరిష్కారం సులువవుతుందని, నేర శోధన, నేర నివారణకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. దొంగతనం కేసులను, ఆక్సిడెంట్ కేసులలో, శాంతి భద్రతలను విఘాతం కలిగించిన కేసులను, ఈవ్ టీజింగ్ కేసులను అనేక కేసులను ఛేదించగలిగామన్నారు.100 స్పీడుతో వెళ్లిన వాహనాల సైతం నెంబర్ కనుగొనేలా అత్యాధునిక కెమెరాలు హైవేల పై ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం మిర్యాలగూడ పట్టణ వ్యాపారవేత్తలు సీసీ కెమెరాల ఏర్పాటుకు 10 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సిఐలు సోమ నరసయ్య పిఎన్డి ప్రసాద్ నాగభూషణం ఎస్ఐలు రాంబాబు లక్ష్మయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# నేడు రేషన్ దుకాణాల బంద్ రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబరు4నీలగిరి వార్త: ప్రతినిధి**

తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

గత ఐదు నెలలుగా కమీషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

లబ్ధిదారుల అనుమతితోనే పశువుల కొనుగోలు చేపట్టాలి

ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా భీమా సౌకర్యం కల్పించాలి

పాడి పశువుల రీసైక్లింగ్ పాల్పడకుండా పటిష్ట చర్యలు

ఇందిరా మహిళ డెయిరీ టీం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మధిర, నీలగిరి వార్త, సెప్టెంబర్4:**

ఇందిరా మహిళ డైరీ లబ్దిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గంలో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టుగా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగోలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని



అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలుకు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు. పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, మధిర తహసీల్దారు మండల రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపీడివోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి రక్తదానంతో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 4:**

ఒక్కరు రక్తదానం చేస్తే ఆ రక్తంతో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి అన్నారు. నగర పరిధిలోని ముస్తఫానగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద వికాస తరంగిణి, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి, మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ పోనుకొల్లు నీరజ కలిసి ప్రారంభించారు. డి.ఎం.హెచ్.ఓ. డా.బి.కళావతి బాయి మాట్లాడుతూ మనం మన జీవిత కాలంలో చేసే దానాలలో అత్యంత విలువైన దానం రక్తదానం. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తదానం వల్ల ముగ్గురి ప్రాణాలను బ్రతికించవచ్చు. రక్తదానం ద్వారా స్వీకరించిన రక్తాన్ని ఉపయోగించడానికి ముందు రక్తకేంద్రం ( బ్లడ్ బ్యాంక్ )లో అనేక పరీక్షలు నిర్వహిస్తారు . క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల రక్తదాతలు తీవ్రమైన వ్యాధుల నుండి బయటపడవచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సలు చేయవలసి వచ్చినప్పుడు, గాయాల ద్వారా రక్తం పోయినప్పుడు, రక్తహీనత మొదలైన వాటికి చికిత్స చేయడానికి, హీమోఫిలియా, సికిల్ సెల్, తలసేమియా పేషంట్లకు రక్తం చాలా అవసరం వుంటుందని అన్నారు రక్తదాతలు ముందుకువచ్చి అవసరంలో వున్న వారికి ఆదుకోవాలని, దాతల వల్ల ఆ వ్యక్తులు ప్రాణాపాయం నుంచి కాపాడబడుతారని అన్నారు, ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు, వికాస తరంగిణి సంస్థ ఛైర్మెన్ పోలా శ్రీనివాస్, రెడ్ క్రాస్ అధ్యక్షులు చంద్రమోహన్, కార్యదర్శి సూర్యప్రకాశ్, ముస్తఫానగర్ మెడికల్ ఆఫీసర్ డా.రమేష్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా ముస్తఫానగర్ మెడికల్ ఆఫీసర్ డా.రమేష్ కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయగా సిబ్బంది చామంతి, ప్రసాద్, శైలజ కూడా రక్తదానం చేశారు. ఈరోజు రక్తదాతల నుండి 38 యూనిట్ల రక్తం సేకరించామని రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి సూర్యప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు, హెచ్.ఈ.ఓ. సత్యనారాయణ, హెల్త్ ఎడుకేటర్ ఖాదర్ బీ, లాబ్ టెక్నీషియన్స్ వీరబాబు, నర్సింగ్ ఆఫీసర్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నిలయం అపార్ట్ మెంటులో ఘనంగా గణనాధునికి పూజలు

**ఖమ్మం నీలగిరి వార్త సెప్టెంబర్ 4:**

నగర పరిధిలోని శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో గల లక్ష్మీ నిలయం అపార్ట్మెంటులో గురువారం ఘనంగా గణనాథునికి పూజలు నిర్వహించారు. ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర్లు, సమరసతా వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపి, అపార్ట్మెంట్ గౌరవ సభ్యులు సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పుష్పార్చన పూజలు నిర్వహించారు. పూజారి ఆమంచి సురేష్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆ పరిసర ప్రాంతానికి చెందిన భక్తులు హాజరై గణనాథునిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. తాళ్లూరి విశ్వనాథం దంపతులతో పూజారి పూజలు చేయించారు.



# పట్టుబడిన 12 వాహనాలు సెప్టెంబర్ 9న వేలం

ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 4:**

వివిధ కేసులలో పట్టుబడిన 12 వాహనాలను సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలు బజాజ్ ఆటో, హెూండా యాక్టివా, హెూండా సిబి ట్విస్టర్, హీరో హెూండా ప్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్, హెూండా షైన్, హెూండా డిఐఓ, టివిఎస్ జూపిటర్, హీరో స్ప్లెండర్ ప్లస్, రాయల్ ఎన్ ఫీల్డ్, హీరో స్ప్లెండర్ ప్రో, బజాజ్ ఆర్ఈ సిఎన్జి ఆటో లు రోడ్డు వర్తి కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు నిర్ణీత 25 శాతం ఈఎండి ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో మద్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయం-1లో సంప్రదించాలని డిప్యూటీ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీస్ లను ఆశ్రయించిన చిట్టీల భాదితులు

**తాళ్లపూడి/ కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలం లోని తిరుగుడు మెట్ట లో ఇటీవల చిట్టి ల డబ్బుతో పరారైన సంఘటన కు చెందిన భాదితులంతా తాళ్లపూడి పోలీస్ లను ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన అధిక సంఖ్య లో బాధిత మహిళలు, ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ వద్ద సి ఐ విజయబాబు కు గ్రామానికి చెందిన నాయకులు అల్లూరి రాంబాబు, అన్నమరెడ్డి శేఖర్, రమణ అద్వర్యం లో భాదితులు ఫిర్యాదు చేసి తమ గోడు వివరించారు. కొవ్వూరు రూరల్ సి.ఐ. విజయబాబు తో వారు మాట్లాడుతూ భాదితులంతా పేద వారని వారికి న్యాయం జరపాలని అన్నారు. కుమార్తె పెళ్లి కోసం ఉంచిన డబ్బు ఇచ్చామని, వడ్డీ కి ఆశపడి చీటీ పాడిన డబ్బు కూడా తిరిగి వడ్డీకి ఆశపడి అతనికే ఇచ్చామని, కూలి నాలి చేసుకుని పోగేసుకున్న డబ్బంతా అతనికే ఇచ్చామని కొంత మంది తాము మోసపోయిన విధానాలను ఏకరవు పెట్టారు. ఓ.సి, బి.సి, ఎస్సి లు కు చెందిన సుమారు రూ. 5 కోట్లు రూపాయలకు పైగా ప్రజలకు ఎగగొట్టడాని, నిందితుడు హైదరాబాద్ వెళ్లిపోయాడన్న సమాచారం పోలీస్ లకు తెలిపారు. ఈ మేరకు పోలిస్ లు పూర్తి స్థాయి లో విచారణ జరిపిస్థానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ టి రామకృష్ణ పాల్గొన్నారు.



# గంజాయి జోలికి పోవద్దు బంగారు భవిషత్ నాశనం చేసుకోవద్దు

పాడేరు నియోజకవర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి,ఈగల్ ఆర్ ఐ రాంబాబు

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ఈగల్ ఆధారిటి ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేత్కర్ కూడలి వద్ద గంజాయి సాగు, రవాణా, వాటి అనర్థాల పై అవగాహన కల్పిస్తి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి, ఈగల్ ఆధారిటి ఆర్ ఐ రాంబాబు లు గంజాయి సాగు రవాణా వాటి వల్ల అనర్థాలపై యువతను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... గంజాయి జోలికి పోవద్దు బంగారు భవిషత్ నాశనం చేసుకోవద్దు అని యువతకు ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఒక్కసారి గంజాయి సరఫరా చేస్తూ పట్టు బడి చేస్తూ నమోదు జరిగితే దేశ వ్యాప్తంగా అన్ని చోట్ల నమోదు అవుతుందని,చదువుకొన్న యువత ఉద్యోగ అవకాశాలు పూర్తిగా కోల్పోతారని, జీవితంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాదని అన్నారు. కేసు నమోదు నిరూపణ అయితే 20ఏళ్లు జైలు శిక్ష విధిస్తున్నట్లు చెప్పారు. దాని మూలంగా తమ భవిష్యత్ తో పాటు కుటుంబ సభ్యులకు దూరం అవ్వాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. స్పెక్సీ కార్డులతో చేత బట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ పరపతి సంఘం ఛైర్మన్ డి వెంకట రమణ, తెదేపా నాయకులు బొర్రా నాగ రాజు, బొర్రా విజయ రాణి, మణి కుడి. కృష్ణ రావు, వెంకట రమణ, గంగపుజరి శివ కుమార్, కిల్లు వెంకట రత్నం, కె పద్మ , ఈగల్ ఆధారిటి టీమ్ శ్రీరాం మూర్తి ఎస్ ఐ, సంతోష్, కిరణ్, పాల్గొన్నారు.




# ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

- అన్నదేవరపేట, రాగోలపల్లి ప్యాక్ సొసైటీ ల, రికార్డుల పరిశీలన

రైతులతో కలెక్టర్ పి ప్రశాంతి ముఖాముఖి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలోని రాగోలపల్లి, అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలలో ఎరువుల వినియోగం, సరఫరా పరిస్థితిని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గురువారంపరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ , భూసారం, పంట విస్తీర్ణం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని దశల వారీగా ఎరువులను వినియోగించు కోవాలని రైతులకు సూచించారు. ఎరువులు ఎక్కువగా వేసినంత మాత్రాన దిగుబడి పెరగదని, బదులుగా నష్టం ఎక్కువ అవుతుందని అన్నారు. అవసరానికి మించి ఎరువులు వాడకూడదని హెచ్చరించారు.అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలో ఈ సీజన్లో 65 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఇది గత సీజన్ కంటే ఎక్కువ అని కలెక్టర్ వివరించారు. రాగోలపల్లి ప్యాక్ సొసైటీలో మాత్రం గత సీజన్, ప్రస్తుత సీజన్ వినియోగం దాదాపు ఒకే స్థాయిలో ఉండి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం పంటలకు సరిపడే విధంగా ఎరువులు కేటాయించి సమయానికి సరఫరా చేస్తోందని, యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియా సరఫరా వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు అవసరమైన ఎరువులు అందిస్తున్నామని వివరించారు. పంట సాగు కు అనుగుణంగా దశల వారీగా ఎరువులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ, తాళ్లపూడి మండలం ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ అగ్రికల్చర్ ఏడి శ్రీనివాసరావు అగ్రికల్చరల్ మండల ఏవో రుచిత ఇతర అధికారులు, సిబ్బంది, ప్యాక్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# దూర్వ అలంకరణలో స్వయం భూ గణపతి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్వయం భూ విఘ్నేశ్వర దేవాలయాలు అన్నింటిలో సుప్రసిద్ధమైన , అతి పురాణ చరిత్ర గల అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ శ్రీ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం స్వామి దూర్వ అలంకరణలో ప్రదోష వేళలో దర్శనమిచ్చారు. వేకువ జామునే స్వామికి పురుష సూక్త విధానంలో పంచామృతములు, నారికేళ ... వివిధ ఫలోదక అభిషేకములు అనంతరం దూర్వ, చందన, విభూది, పసుపు, కుంకుమ అలంకారములు జరిపినట్లు ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణమూర్తి తెలియజేశారు. నవరాత్రుల్లో శ్రీ గణేశుడు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తూ భక్తుల సంకల్పాన్ని నెరవేరుస్తూ కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెందినట్లు పురాణాలు చెబుతున్నాయి.



# ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో చిడిపి, కుమారదేవం, దొమ్మేరు, నందమూరు, పసివేదల, మద్దూరు, సీతంపేట, వాడపల్లి, వేములూరు గ్రామాలకు చెందిన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 8,53,793/- ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ సురపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, ఎంపీపీ కాకర్ల నారాయుడు, సొసైటీ అధ్యక్షులు, నాయుడు వీర్రాజు, చావ శ్రీనివాస్, గండి పోచమ్మ ఆలయ ఛైర్మన్ సుంకవల్లి వెంకటేశ్వరరావు కొవ్వూరు మండల అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు ,కే రంగారావు, బేతన నారాయణ దేవర శ్రీనివాస్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గంజాయి పట్టివేత వాహనం సీజ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తమిళనాడు రిజిస్ట్రేషన్ కి చెందినటువంటి ఇన్నోవా వెహికల్ టి ఎన్ 69 ఏ ఎం 4777 వాహనంలో సుమారు 600 కేజీల గంజాయి వస్తుంది అనే సమాచారం మీద వైజాగ్ జోనల్ యూనిట్ అయినటువంటి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో టీం సభ్యులు కొవ్వూరు టోల్ ప్లాజా దగ్గర ఇన్నోవా వెహికల్ ను ఆఫ్ చేయడానికి ప్రయత్నించగా అది అక్కడ ఆగకుండా ముందుకు వచ్చేయడంతో ఆ వాహనమును చేజ్ చేసుకుంటూ తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం వరకు రాగా అక్కడ ఆ వాహనమును అదుపులోకి తీసుకోవడం జరిగినది . గంజాయిని తరలిస్తున్న నిందితుడిని తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కి తరలించారు.అందులో ముగ్గురు తమిళనాడుకు చెందినటువంటి వ్యక్తులు దిగి పారిపోగా ఒకరు అనగా మహారాజన్ రాజా అనేటువంటి వ్యక్తి ని అదుపులోకి తీసుకున్నారు పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# మాంటిస్సోరిలో ఘనంగా ఓనం వేడుకలు

**తాళ్లపూడి, కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కేరళ రాజు మహా బలి తిరువానం రోజున సంవత్సరానికి ఒక్కసారి కేరళ ప్రజల కోశం భూమి మీదకు వస్తారని అదే రోజు ఓనమ్ పండుగ నిర్వహించుకుంటామని మాంటిస్సోరీ ఇంగ్లీష్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిష్ తెలిపారు. ప్రతి ఏటా మిగతా పండుగలు మాదిరిగానే ఆయన స్వంత రాష్ట్రం లోని ఓనమ్ పండుగ అందరికి తెలియ పరిచేందుకు గాను జరుపుతుంటామని అన్నారు. ఇళ్ల ముందు పెద్ద పెద్ద ముగ్గులు పూలతో అలంకరణ చేసి మహా బాలి రాజు ను ఆహ్వానిస్తామని అదే పండుగను తాళ్లపూడి లో నిర్వహించారు. స్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులతో కళకళ లాడింది.




# గంజాయి తరలిస్తున్న ఇరువురి అరెస్ట్ చీడికాడ ఎస్సై బి సతీష్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై బి సతీష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు చీడికాడ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ,సిబ్బంది కలసి చీడికాడ మండలం , కోణం గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖి చేయుచుండగా ఈనెల మూడవ తేదీన సాయంత్రం 4 గంటల సమయంలో ఇద్దరు యువకులు గుడివాడ గ్రామం వైపు నుండి ఒక మోటార్ సైకిల్ పై వచ్చుచూ పోలీస్ లను చూసి మోటార్ సైకిల్ వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని పట్టు కొన్నట్లు తెలిపారు. విశాఖపట్నం అక్కయ్యపాలెం నందగిరి నగర్ కు చెందిన విద్యార్థి గోగాడ హరి సంపత్ ( 20) విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీకి చెందిన రేవాడ కిరణ్ ( 20) లు పెదబయలు సమీప ఒరిస్సా రాష్ట్రము నుండి 3 కేజీ ల గంజాయి కొని తరలిస్తున్నట్లు తెలుసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 3 కేజీ ల గంజాయి రెండు సెల్ ఫోన్లు , ఒక మోటార్ సైకిల్ స్వాదిన పరచు కొని 4.09.2025 దిన చోడవరం కోర్టు తరలించగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా విక్రయించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ ఐ హెచ్చరించారు.




# సొసైటీలను సందర్శించిన ఆర్డీవో కొవ్వూరులో ఆర్డీవో ఎరువుల దుకాణాల తనిఖీ, యూరియా నిల్వల పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ రాణి సుస్మిత గురువారం పట్టణంలోని ప్యాక్ సొసైటీ, గోదాములను సందర్శించి యూరియా నిల్వలు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు.రైతులకు సరఫరా అయ్యే ఎరువులు సక్రమంగా వినియోగమవుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించి, రికార్డుల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.రైతులు వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు దశలవారీగా ఎరువులను వాడాలని, అవసరానికి మించి ఎరువులు%-%పురుగుల మందులు వాడితే పంటలకు మేలు కంటే నష్టం కలుగుతుందని ఆర్డీవో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మార్వో దుర్గాప్రసాద్ ప్యాక్ సొసైటీ సిబ్బంది, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామములో జిల్లాపరిషత్ హైస్కూల్ నందు, తాళ్లపూడి లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవం అత్యంత ఘనముగా నిర్వహించారు. లయన్స్ క్లబ్స్ జోన్ చైర్మన్ లయన్ యనమదల సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ 3 వ వైస్ ప్రెసిడెంట్ పీఎంజేఫ్ లయన్ వి. విజయకుమార్ రాజు పుట్టినరోజు సందర్భంగా గురువారం ఉపాధ్యాయులను సన్మానించాలని, జిల్లా గవర్నర్ ఇచ్చిన సూచన మేరకు, ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసాపత్రములు లయన్ యనమదల సుబ్రహ్మణ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ నున్న సోమశేఖర్ బాబు, కోటారు కృష్ణా రావు,, జమ్ముల నరేంద్ర పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కొయ్యూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి అన్నదేవరపేట రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరణ చేయాలని కోరుతూ సెప్టెంబరు 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి. తూర్పుగోదావరి జిల్లాభవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)పిలుపుతెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ధరించి,సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దాదాపు 15 నెలలు అవుతున్న కూడా సంక్షేమ బోర్డు విషయం గురించి ప్రస్తావించలేదని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,కార్మిక శాఖ మంత్రి, ఇతర మంత్రులకు, ఎమ్మెల్యేలకు,అధికారులకు వినతి పత్రాలు, రాయబారాలు చేసిన కూడా స్పందించకపోవడంతో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని జిల్లాలోని నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని తూర్పుగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వల్లేపల్లి నరసింహామూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిఎం.సుందర్ బాబు కోరారు.ఉప్పె కేదార్ బేతాళ కృష్ణ పీతల నాగేశ్వరరావు సిద్ధ సత్యనారాయణ డి సత్తిబాబు బాటసారి పాల్గొన్నారు.




# ఘనంగా పరిమ హరిచరణ్ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పరిమహరి చరణ్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి. గురువారం కొవ్వూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసం నందు అభిమానులు అభిమాన నాయకుడి పుట్టినరోజును ఘనంగా జరిపారు తీన్మార్ డప్పులతో బాణాసంచాను పేల్చి అభిమానులు ఆనందాన్ని చాటు కున్న అభిమానుల ఆనందోత్సవాలు మధ్య పరిమి హరిచరణ్ సతీసమేతంగా కేకులు కట్ చేసి అందరికీ అందించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం లోని పలువురు ప్రముఖులు పాల్గొ ని పర్మిన హరిశ్చంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# ఎరువుల సరఫరా పై విజిలెన్స్ పర్యవేక్షణ

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ మండలంలో ఎరువుల సరఫరా పై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చేడి తేడా వ్యవసాయ అధికారిని ఏ కృష్ణవేణి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చీడికాడ మండలానికి 200 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని ఇప్పటివరకు 12 మెట్రిక్ టన్నులు ప్రతి రైతు భరోస కేంద్రానికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. రెండవ విడత జైతవరం, కండివరం, జి కొత్తపల్లి చుక్కపల్లి, అర్జునగిరి,బైలపూడి, చీడికాడ రైతు సేవ కేంద్రాలకు 72 మెట్టుకు టన్నులు కేటాయించడం జరిగిందని. మిగిలిన రైతు సేవ కేంద్రాలకు ఈ వారంలో యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల్లో ఎరువుల సరఫరాకు వ్యవసాయ సహాయకులు మహిళా పోలీస్ గ్రామ రెవెన్యూ అధికారి ఒక టీం గా ఏర్పరిచి వారి ద్వారా రైతులకు ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎరువుల సరఫరాపై ఏమైనా సమస్యలు ఉంటే ఎంపీడీవో ఎంఆర్ఓ ఎస్సై వ్యవసాయ అధికారిని కి ఫిర్యాదులు చేయవచ్చున్నారు. మండలంలో సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు సరఫరా జరుగుతుందని రైతన్నలు ఇబ్బందులు పడాక్కర్లేదని రైతుల సాగును బట్టి ఉన్నతాధికారులకు తెలియజేసి ఎరువులను రప్పించడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు రైతు సేవ కేంద్రాలు ఎదుగుల డీలర్ల గోదాములను పర్యవేక్షించి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని విజిలెన్స్ టీం పర్యవేక్షణలో ఎక్కడ ఎరువులు అవకతవకలు జరగకుండా రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులని అటువంటి ఉపాధ్యాయలను గౌరవించవలసిన బాధ్యత అందరి పైన ఉందని లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ గురు పూజ్యులు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జరుపుకొను ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెలవు దినం కావడంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కొవ్వూరు పట్టణంలోని అల్లూరి నాగరత్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు కొవ్వూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ ఎనమదల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయులను సత్కరించారు ఈ సందర్భంగా జోన్ చైర్ పర్సన్ యనమదల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భావితరాల బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు అన్నారు. ప్రతి చిన్నారికి తల్లి తండ్రి దైవ సమానులని అటువంటి దైవ సమానులైన మూడో వ్యక్తి ఉపాధ్యాయుడు అని అన్నారు. గురువు లేని విద్య దేనికి పనికిరాదని, తెలిపారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు, సభ్యులు మహమ్మద్ హుస్సేన్, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు కలగర వెంకటరావు, ప్రధానోపాధ్యాయులు రామానుజన్, ఉపాధ్యాయులు మన శ్రీ, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



# సమర్థంగా డీఎస్సీ నిర్వహణ లోకేశ్‌కు కేబినేట్ అభినందన

**అమరావతి,సెప్టెంబరు4నీలగిరి వార్త ప్రతినిధి**

డీఎస్సీ సమర్థంగా నిర్వహించారంటూ కేబినెట్ సమావేశంలో మంత్రులు.. నారా లోకేశ్ కు మంత్రులు అభినందనలు తెలిపారు. డీఎస్సీ అడ్డుకునేందుకు 72 కేసులు వేసినా ప్రతి సవాల్‌ను దీటుగా ఎదుర్కొని మెగా డీఎస్సీ నిర్వహణ విజయవంతం చేశారని ప్రశంసించారు. డీఎస్సీకి ఎంపికైన పోలీసులు.. ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకుంటే పోలీసుశాఖలో ఏర్పడే ఖాళీలను త్వరగా భర్తీ చేయాలనే అంశంపై చర్చించారు. దాదాపు 400మంది వరకూ పోలీసులు డీఎస్సీకి ఎంపికయ్యారని మంత్రులు అంచనా వేశారు. డీఎస్సీకి వెళ్లిన వారితో ఏర్పడే పోలీసు ఖాళీలు త్వరితగతిన భర్తీకి ఎదురయ్యే లీగల్ సమస్యలను పరిష్కరించుకుందామని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## విపక్ష విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలి కేబినేట్ సమావేశంలో మంత్రులకు సిఎం సూచన

**అమరావతి,సెప్టెంబరు4నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వంపైనా, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఎలాంటి విమర్శలు వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ.. ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు. అలాగే యూరియా విషయంలో కూడా మంత్రులు సకాలంలో స్పందించి వైకాపా దుశ్చర్యలను ఖండించాలన్నారు. వైకాపా విమర్శలకు దీటుగా స్పందించాలన్నారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడం వల్లే నేతలు నింద పడాల్సి వస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. అరుణ.. రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

## ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో గణనాథుడి నిమజ్జన వేడుకలు

నిమజ్జన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి నిమజ్జన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు ఇచ్చట ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# 100 ఏళ్లలో రాని భారీ వరద వచ్చింది కామారెడ్డి జిల్లా ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటాం

- సిఎం రేవంత్ రెడ్డి
- కోడంగల్ తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- వరద నష్టం పై పూర్తిస్థాయి అంచనాలను అధికారులు తయారు చేయాలి
- వరద వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందిస్తాం
- కష్టాల్లో ఉన్న ప్రజలకు నాయకులు దగ్గరగా ఉండాలి
- వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త

100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది, ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కురుడు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి.ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి.ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు.

కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క , సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్ , ఆర్%ఏ%బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు.కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.

ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్ధనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు.వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్%ఏ%బీ వంతెన తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మీటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.నిజామాబాద్ ఇంచార్జి మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,లి ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నేడు



కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని , పోచారం, నిజాంసాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లా లో తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసే ప్రజల ప్రాణాల సంరక్షించుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నియామకంపై డిమాండ్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పడకల సంఖ్యకు అనుగుణంగా శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డు సిబ్బందిని తక్షణమే నియమించాలంటూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు లేఖ అందజేసి ఆసుపత్రి ముందు సిబ్బంది నిరసన తెలిపారు ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రిలో 330 పడకలు ఉండగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం 150 మంది సిబ్బంది 100 పడకలకు 45 మంది చొప్పున ఉండాలని స్పష్టం చేశారు. అయితే కేవలం 77 మంది మాత్రమే పని చేస్తుండటంతో సిబ్బందిపై రెట్టింపు పని భారం పడుతూ అనారోగ్యాలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా కలెక్టర్ సహా అధికారులు సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చినా అమలు జరగలేదని ఆయన మండిపడ్డారు సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ వారం రోజుల్లో అదనపు సిబ్బందిని నియమించి భారం తగ్గిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు హామీని గౌరవించి వారం రోజుల్లో సిబ్బందిని నియమించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాగమణి భాగ్య లత సుజాత జయ తిరుపతి రవి లావణ్య లలిత మమత స్నేహ రంగయ్య రమ పుష్పలతతో పాటు పలువురు శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టర్ కుమార్ దీపక్ ను సన్మానించిన జిఎం రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లను కలిసి పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. ఏరియాలోని కె.కె 2 ఉపరితల గని ఆర్ అండ్ ఆర్ అలాగే భూసేకరణ సమస్యల పై కలెక్టర్ తో చర్చించారు. అనంతరం జిల్లా డి.ఎఫ్.ఓ శివ ఆశిష్ సింగ్ లను కలిసి పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. రామకృష్ణాపూర్ ఆర్కే.ఓ.సి అటవీ భూమి సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు..




## వేములవాడలో గణేష్ నిమజ్జనం భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

మాజీ సర్పంచ్ మాజీ ధర్మకర్త బీసీ నేత పొలాస నరేందర్ పిలుపు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో నేడు జరగనున్న శ్రీ గణేశుడి నిమజ్జనోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని మాజీ సర్పంచ్ మాజీ ధర్మకర్త బీసీ నేత పొలాస నరేందర్ పిలుపు నిచ్చారు. నవరాత్రుల్లో విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించి మండపాలను అందంగా అలంకరించి రకరకాల పూజలు నైవేద్యాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులు భక్తులందరికీ ఆయన అభినందనలు తెలిపారు ప్రజలందరికీ విఘ్నేశ్వరుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు సిరిసంపదలు ప్రసాదించాలని ఆకాంక్షించారు అలాగే నేడు జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను పోలీస్ మున్సిపల్ విద్యుత్ ఎక్సైజ్ దేవాదాయ శాఖల సూచనలు సలహాలను పాటిస్తూ సురక్షితంగా ఆనందంగా నిర్వహించాలని కోరారు.



## రాయితీ రాజ్మా విత్తనాల సద్వినియోగంతో ఆర్థిక పురోగతి ఎంపీపీ, జడ్పిటిసి

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి

రాయితీ రాజ్మా ల వినియోగంతో మరింత ఆర్థిక పురోగతి సాధించ గలరని స్థానిక ఎంపీపీ బాకా ఈశ్వరి జడ్పిటిసి జానకమ్మలు చెప్పారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయ సమావేశ మందిరంలో గురువారం రాయితీపై రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమని వ్యవసాయ శాఖ చేపట్టారు. ఈసందర్భంగా గిరిజన రైతులకు ఎంపీపీ బాకా ఈశ్వరి, జడ్పీటీసీ చటారి జానకమ్మ, జిల్లా వ్యవసాయ ఆధికారి నందు చేతులు మవిదుగా అందజేశారు.

మండల వ్యాప్తంగా సుమారు 355 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు అన్ని రైతు సేవ కేంద్రాలలో 90 శాతం రాయితీపై పంపిణీకా సిద్ధంగా వున్నాయని అన్నారు. ఈవిషయని గిరిజన వ్యవసాయ రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, పోతంగి సర్పంచ్ వెంకటరావు, స్థానిక వ్యవసాయధికారి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ శ్రీరాములు, మాజీ ఎంపీపీ దన్నేరావు, ఆయా పార్టీ నాయకులు సింహాచలం, సుబ్బారావు, మండ్యాగురు స్వామి రైతులు పాల్గొన్నారు.



## తల్లి దూరమైన చిన్నారికి యూనిటీ ఫర్ చారీటి ట్రస్ట్ పాల డబ్బాలు పంపిణీ గసబ సర్పంచ్ సునీత

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

నాలుగు నెలల పసికందుకు తల్లి దూరమైంది. ఆ లన పాలన చూసే వాళ్ళు ఎవరూ లేరు. ఈ తరుణంలో గసభ పంచాయతీ సర్పంచ్ పి సునీత, భర్త మాజీ సర్పంచ్ పి.సురేష్ కుమార్ల మానవత దృక్పథం చక్కటి సేవా భావంతో ముందుకు వచ్చి ఆ శిశువును కాపాడుకునే దిశగా వారు ప్రయత్నానికి ఎవరైనా చేతులు జోడించి నమస్కరించక తప్పదు. డుంబ్రిగుడ మండలం, గసబ పంచాయతీ, మొర్రిగూడ గ్రామానికి చెందిన పాంగి. బుచ్చలమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో 4నెలల శిశువు తల్లిని కోల్పోయింది.కుటుంబం పేదరికం కావడంతో బాబు పోషణ కు కష్టంగా మారింది. ఈ విషయాన్ని యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ ఫౌండర్ నీలి ఆదిత్య దృష్టిలో గసబ సర్పంచ్ పాంగి. సునీత దంపతులు తీసుకొని వెళ్ళడంతో ముందుకు వచ్చి పాల డబ్బాలు పంపిణీ చేసి ఉదారతను చాటారు.అలాగే భవిష్యత్ లో కూడా బాబుకి కావాల్సిన పాల డబ్బాలు పంపిణీ చేస్తామని చెప్పారు. గొప్ప మానవత్వాన్ని చాటిన ట్రస్ట్ ఫౌండర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలి నారాయణ, వార్డ్ మెంబర్ పాంగి. సత్యనారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## వినాయక ఉత్సవాల సందర్భంగా అన్న సమారాధన

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

డుంబ్రిగూడ మండల కేంద్రంలోని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించారు. వినాయక ఉత్సాహోలో భాగంగా జిసిసి మేనేజర్ ఎల్. దామోదరం, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు టి.సుబ్బారావుల ఆర్థిక సాయంతో గురువారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మండల ప్రజలు గ్రామస్తులు యావన్మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టిఎన్టియు ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, వినాయక ఉత్సాహ కమిటీ యువత పాల్గొన్నారు.



# వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీకగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

### ఏరియాలో మతసామరస్య వాతావరణం హర్షణీయం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ఎస్వి టెంపుల్ ఏరియాలో గురువారం ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు భక్తులకు అన్నసేవ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 11 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను అన్ని మతాల ప్రజలు కలిసి జరుపుకోవడం విశేషం. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాజాలు కలిసి మతసామరస్యానికి ప్రతీకగా ఈ పండుగలను జరుపుకుంటున్న విధానం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. మత భేదాలు పక్కన పెట్టి భక్తి, భ్రాతృత్వంతో ఉత్సవాలను నిర్వహించుకోవడం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఉత్సవాల సమయంలో గణనాథుడి ఆలయం పరిసరాలు భక్తుల రాకతో కళకళలాడాయి. మండలి సభ్యులు, కాలనీవాసులు కలిసికట్టుగా ఆలయం అలంకరణ, పూజా కార్యక్రమాలు, అన్నదాన ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. భక్తులు ఈ సందర్భంగా మండలి సభ్యుల సేవా కార్యక్రమాలను అభినందించారు. అన్నదాన కార్యక్రమంలో వినాయక మండలి కమిటీ సభ్యులు జాడ క్రాంతి కుమార్, మహ్మద్ ఖాసీం, మేకల సాయికుమార్, రాం ఓవదేశ్, ఎండి నజీమ్, కిందింటి కుమార్, మేకల అరుణ్, దేశమల్ల సిద్దార్థ, భీమా గణేష్, జాడ కీర్తి కుమార్, బబ్బెర విజయ్, నన్నపురాజు శ్యాంసుందర్, ఐలవేని ఈశ్వర్, కౌట్ల వెంకటేష్, రాజు శర్మ, శివ శర్మతో పాటు మహిళలు, భక్తులు, కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై గణనాథుడిని దర్శించి ఆశీర్వాదాలు పొందారు.




# సుగాలి ప్రీతి కేసుపై హైలెవల్ కమిటీ తో విచారణ చేపట్టాలి వైసిపి ఎంపీపీ, జడ్పీటీసీ

**డుంబ్రిగుడ నీలగిరి వార్త ప్రతినిధి**

సుగాలి ప్రీతి కేసుకు సంబంధించి హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసి, అందులో సీబీఐని భాగస్వామ్యం చేసి విచారణ చేపట్టాలని డుంబ్రిగుడ మండల ఎంపీపీ, బాక. ఈశ్వరి జడ్పీటీసీ, చటారి జానకమ్మ, వైసీపీ పార్టీ అధ్యక్షుడు పాంగి.పరశురామ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గురువారం వైసీపీ పార్టీ నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో టిడిపి ప్రభుత్వ హయంలో గిరిజన బాలిక సుగాలి ప్రీతి హత్య జరిగిందని అప్పటి అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతో బాధకరంమని అన్నారు. ఈవిషయమై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హత్య చేసినా నిందితులను కాపాడుతున్నరని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఈకేసు విషయంలో పూరోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పిన పవన్ కళ్యాణ్ అధికారం వచ్చాక పట్టించు కోవడం లేదని అన్నారు. స్వార్ధ రాజకీయం ప్రయోజనం కోసం సుగాలి కేసును ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాన్లు వాడుకుంటున్నారని అన్నారు. ఈసందర్భంగా సుగాలి ప్రీతి కుటుంబానికి డుంబ్రిగుడ మండలం వైసిపి నుంచి అండగా ఉంటామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ శెట్టి .ఆనందరావు, పోతంగి సర్పంచ్ వెంకట్రావు, గుంటసీమ సర్పంచ్ గుమ్మ .నాగేశ్వరరావు వైసీపీ మండల సీనియర్ నాయకులు బాక సింహాచలం పాల్గొన్నారు.




# "డుంబ్రిగుడ" లో ఘనంగా గణనాధుని నిమజ్జనం

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలోని నవరాత్రులు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన చవితి ఉత్సవాలను గురువారం శ్రీ సిద్ధి వినాయక గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలతో గ్రామంలోని వినాయక విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాగా నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకుగాను అరకులో సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి ఆదేశాల మేరకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పాపినాయుడు పర్యవేక్షణలో స్థానిక పోలీసులు గస్తీ నిర్వహించి రాకపోకల వాహనాలకు దారి మళ్లిస్తూ నిమజ్జన కార్యక్రమం విజయవంతానకి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయానికి స్థానికులు అభినందించారు. నిమజ్జన ఈ కార్యక్రమానికి స్థానిక దేశం పార్టీ మాజీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు తో పాటు సర్పంచ్ వెంకటరావు ఉత్సవ కమిటీ సభ్యులు నవ సూర్య, సూర్య ప్రకాష్, సురేంద్ర, ఉదయ్ స్వరూప్, సాయి పాల్గొన్నారు.





# సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వాణి విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని వాణి విద్యాలయంలో ఘనంగా ముందస్తుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి ఉపాధ్యాయులందరిని పూల మాలలతో శాలువాలతో సన్మానించారు ప్రతి ఉపాధ్యాయుడు సమాజ నిర్మాత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిల్లలు ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ గురించి ఉపన్యాసాలు ఇచ్చారు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ బద్దరి అనంతరెడ్డి సార్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ని స్ఫూర్తిగా తీసుకొని నడుచు కోవలని సూచించారు ప్రతి ఉపాధ్యాయున్ని గౌరవిస్తూ వారి సూచనలు సలహాలు పాటించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృంధం మరియు పాఠశాల కరస్పాండెంట్లు బద్దం అనంతరెడ్డి పిల్లి మహేష్ టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ లేని లోటు పూడ్చలేనిది అబ్దుల్ అజీజ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా రామకృష్ణా పుర్ పట్టణం శ్రీనివాస నగర్ లో ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని యువకుడు కూశనపెల్లి నవీన్ మృతి చెందిన ఘటన అందరిని కంటతడి పెట్టించింది. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతుడు నవీన్ రెండు నెలలుగా పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. నవీన్ మృతి విషయం తెలుసుకున్న తవక్కల్ విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ తన సంతాపం వ్యక్తం చేశారు. నవీన్ మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నవీన్ లేని లోటు పూడ్చలేనిది అని తమ తవక్కల్ పాఠశాలలో రెండోవ తరగతి చదువుతున్న నవీన్ కుమారుడు ప్రియాంష్ కు పదోవ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తానని అవసరమైతే భవిష్యత్తులో ఉన్నత విద్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నవీన్ కుటుంబానికి భరోసా కల్పించారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.ప్రైవేటు ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రెండవ మహాసభ గురువారం కొవ్వూరులో ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో జరిగింది.మహాసభ కి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.మహాసభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం కట్టబడి ఉందని ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తావని బిఓసి బోర్డును పునర్దరించి అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలియజేశారుమహాసభ ప్రారంభానికి ముందు జెండా ఆవిష్కరణను గౌరవ సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్ పి వెంకన్న సంఘం జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రారంభమైన మహాసభను గౌరవ హైకోర్టు న్యాయవా నంబూరు శ్రీమన్నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులందరికీ ఇఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ సౌకర్యం వర్తించే విధంగా బిఓసి బోర్డును పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రిషన్ కార్మికులకు సర్టిఫికెట్ లైసెన్స్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ వర్కర్ల ప్లంబింగ్ వర్కర్ల భవనిర్మాణ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉధృతమైనటువంటి పోరాటాలు చేస్తామని అన్నారు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు బిఓసి బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ రామకృష్ణ గమాట్లాడుతూ బి వో సి బోర్డులో ఉన్నటువంటి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వాలు పక్కదారి పట్టించి అసంఘటిత రంగ కార్మికులకు తీవ్రమైనటువంటి అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగులో ఉన్నటువంటి 46 వేల కార్మికుల క్లేయములు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నాయకురాలు ఈమని మల్లిక మాట్లాడుతూ గటిత రంగంలో 50 శాతం గా ఉన్నటువంటి మహిళలకు తగినటువంటి సౌకర్యాలు లేవని అన్నారు ప్రభుత్వం తక్షణమే మహిళా కార్మికులందరికీ పని ప్రదేశాలలో భద్రత కల్పించాలని అదేవిధంగా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ మహిళలకు వేతనాలను సమానంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన వంటి రొంగల హరీష్ కుమార్, సిరవరపు రామ శ్రీనివాస్ లకు శాసనసభ్యులు ముప్పిటి వెంకటేశ్వరరావు తెలుగుదేశం నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంతమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు దాయని రామకృష్ణ రాష్ట్ర నాయకులు సంగం రాష్ట్ర సహాయ కార్యదర్శి మంత్రి ప్రకట శ్రీనివాసు రాష్ట్ర నాయకులు బత్తిన శ్రీనివాసు, రాఘవేంద్రరావు , మరపట్ల శ్రీనివాసు గౌరవ అధ్యక్షులు ఎస్పీ వెంకన్న ఉపాధ్యక్షులు వీరబ్రహ్మం, కోశాధికారి చిన్నప్ప శ్రీనివాసు పాల్గొన్నారు.



# కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించింది వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం సీఎం కామారెడ్డి కలెక్టరేట్ లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ కు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరు, వైద్య సేవలు, పునరావాసం వంటి మౌలిక అవసరాలు తక్షణమే అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరద సహాయంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని సీఎం సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం ముందు వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గౌరవ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# సరైన అనుమతులు లేని ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి శ్రీరామ రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలను సీజ్ చేయాలి

### ప్రైవేట్ పాఠశాల వత్తాసు పలుకుతున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి

### కోసిగి రోడ్లో ధర్నా రాస్తారోక చేసిన విద్యార్థి సంఘ నాయకులు

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త ( సెప్టెంబర్ 4**

ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేని శ్రీరామ పాఠశాల రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలను సిజ్ చేయాలని ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ పాఠశాలాల బయట కోసిగి రోడ్ లో ధర్నా నిర్వహించి రాస్తరోక చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్ శేఖర్ ఆఫ్రిది రఘునాథ్ కృష్ణ కాజా సురేష్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు చే బోధించడం జరుగుతుందని సరైన వసతులు లేకపోయినా విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దీనికి ఆధానంగా బుక్స్ యూనిఫామ్ మిగతా ఫీజు లతో కలిపి విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేయడం జరుగుతుంది,అదేవిధంగా బస్సులకు వ్యాన్లకు సరైన ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి విద్యార్థులను పశువుల్లా ఎక్కించుకొని తరలించడం జరుగుతుంది అని వారు ఆరోపించారు . ఇవే కాక పాఠశాలల్లోనే వారి గృహాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది వారు వంట చేసుకునేటటువంటి వంటగ్యాస్ అనుకోని ప్రమాదం జరిగితే విద్యార్థులకు ప్రాణహాని తలెత్తే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,కొన్ని తరగతి గదుల్లో ఫ్యాన్ల విద్యార్థులు ఉక్కపోత కీ గురువుతున్నారు. కొన్ని పాఠశాలలకు ఫైర్ పర్మిషన్ లోను గ్రౌండ్ పర్మిషన్ విషయంలోనూ ప్రభుత్వం నుండి ఎలాంటి పర్మిషన్ లేకపోయినా ఎంఈఓ ఆంజనేయులు ప్రైవేట్ పాఠశాలల దగ్గర ముడుపులు తీసుకుని పర్మిషన్లు లేకపోయినా ఉన్నాయని సృష్టించడం జరిగింది. కావున పై విద్యాధికారులు ఎమ్మిగనూర్ ప్రైవేటు పాఠశాలకు వత్తాసు పలుకుతున్న మండల విద్యాధికారి ఆంజనేయులు ను సస్పెండ్ చేసి శ్రీరామ రవీంద్ర విద్యా నికేతన్ పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు



# భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రైవేటు ఎలక్ట్రికల్ అన్న ప్లంబింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రెండో మహాసభ కొవ్వూరు పట్టణం ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో గురువారం జరిగింది. కార్యక్రమం అనంతరం నూతన కమిటీ ఎన్నికైనది ఈ కమిటీ ముఖ్య సలహాదారులుగా హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ, గౌరవ సలహాదారులుగా ఈమని మల్లిక, గౌరవ అధ్యక్షులు ఎస్పీ వెంకన్న, అధ్యక్షులు రొంగల హరీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మరపట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెండ్యాల వీరబ్రహ్మం, సిర పరపు రామ శ్రీనివాస్ కార్యదర్శులు చింతపల్లి డానియల్ ,గుండా బత్తుల రాజేష్, మైనిపల్లి సత్తిబాబు కోశాధికారి చిన్నప శ్రీనివాస్ స్క్వాడ్ నెంబర్లు కావూరి రాజేష్ పెంట వెంకటరత్నం కొమ్ము రామకృష్ణ తదితరులు ఎన్నికైన టువంటి కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలియజేశారు.






## పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్

అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది



## పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

### - విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామీనన్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు. కేరళ యువతి, ఢిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది.




## ఆంధ్రాకింగ్ తాలూకా... రామ్

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.



## అల్లరి నరేశ్ ..ఆల్కహాల్ టీజర్ విడుదల

అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు- కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.